305931

11-1-81

HYDERABAL EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERARAD

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

హైదరాబాదు
ఆదివారం
11-1-1981

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
సంపుటం : 67
సంచిక : 278
పుటలు : 10
వెల : 50 పైసలు

అమ్మకమునకు వున్నవి
క్రొత్తగా చేయించిన 12, 9 వేల లీటర్ల పెట్రోలు ఆయిల్ టాంకర్లు అన్ని ఫిట్టింగ్సుతో కండిషనులో వున్నవి.
పర్వతనేని నాగేశ్వరరావు
ఇండియన్ ఆయిల్ డీలర్, బస్‌స్టాండ్ దగ్గర
గుడివాడ. ఫోన్స్: 575, 500

దేశంలోని అన్ని భాషల అభివృద్ధికి ప్రభుత్వ సహాయం: ప్రధాని ప్రకటన

మధురై, జనవరి 10 :

హిందీయేతర ప్రాంతాల ప్రజలపై హిందీని బలవంతాన రుద్దే ప్రశ్నే లేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తిరిగి పోనీ నిచ్చారు.

బుధ : ప్రపంచ తమిళ మహాసభల ముగింపు ప్రవచనంగా గానిస్తూ, దేశంలో అన్ని భాషల అభివృద్ధికి సహాయపడడమే ప్రభుత్వ విధానంగా స్పష్టం చేశారు. రాజ్యాంగంలో ఉదహరించిన భాషలే గాక ఇతర చిన్న భాషలను గిరిజన ప్రాంతాల భాషలను కూడా అభివృద్ధి చేయడమే తమ విధానంగా తెలిపారు. హిందీని అనుసంధాన భాషగా మాత్రమే ప్రభుత్వం భావిస్తుందని వివరించారు.

వివిధ భాషల వారు తమవులాడుకోవడం మానాలని, ఇటువంటి వివాదాలపై అనవసరంగా ఎంతో శక్తి వృథా అవుతున్నదని తాను అభిప్రాయపడుతున్నానని ప్రధాని తెల్పారు

శ్రీమతి గాంధి తమిళం ప్రవచనంలోని గొప్ప భాషలలో ఒకటిగా వర్ణించారు. పూర్వ సంగము కాలం నాటి గ్రంథాలు, కురల్, నయనార్లు ఆళ్వార్లు ప్రబోధాలు, మహాకవి భారతి స్వాతంత్ర్య గీతాలు అన్నీ భారతియ, అంతర్జాతీయ సాహిత్యానికి ఎంతో దోహదం చేశాయని ప్రశంసించారు.

ప్రపంచ తమిళ మహాసభలు నేటి రాత్రి ముగిశాయి. ప్రధాని తిరిగి మద్రాసు వెళ్లిపోతారు.

నవంబరు 10 లక్షల మంది మధురకు చేరుకుని మహాసభలను తిలకించారు. ట్రాఫిక్ దాదాపుగా ఆగిపోయింది. ఇటాలు అడుగడుగునా ఆగి నడవాల్సి వచ్చింది. ప్రతిచోట ట్రాఫిక్కులాట ఏర్పడింది. జనం ప్రత్యేక బస్సులలో వచ్చారు. పండలాది కార్లు కూడా ఇరుకై చేరుకున్నాయి. పూరేగింపు ప్రారంభమైనాక వేలాదిగా జనం ఇరుకు వీధులను అదుపు చేయడం పోలీసులకు కష్టమైపోయింది.

రాష్ట్రపతి సందేశం

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ మహాసభలకు పంపిన సందేశంలో, తమిళం అతి ప్రాచీనమయిన భాష అని, పుష్కలంతమయిన సాహిత్య సంపద కలదని, ఇటువంటి మహాసభలు ప్రపంచమంతటా గల తమిళ పండితులు ఒకచోట చేరి అభిప్రాయాలు, అనుభవాలు పరస్పరం తెలుపుకునేందుకు అవకాశాలను కల్పిస్తాయని పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. హిదయతుల్లా తమ సందేశంలో తాము 'కురల్' గ్రంథం ప్రేమించి అనువాదం చదివామని, అయితే కంబ రామాయణం అనువాదం కనుపించలేదని, ఈ మహాసభ భారతీయ భాషలలోకి లలువాదాలను ప్రోత్సహిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు.

భద్రతా ఆర్డినెన్సులకు ఆమోదం

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెసు (ఇం) కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ తమపార్టీ అధికారంలో వున్నా, ప్రతిపక్షంగా వున్నా అన్నివర్గాల ప్రజల ఐక్యత సాధించడం, సంస్థను పటిష్టం చేయడం ప్రధాన కర్తవ్యమని ఉద్ఘాటించారు.

"ప్రజలలో ప్రతివర్గం వారికి సమస్యలున్నాయి. తమ కోర్కెలను ప్రభుత్వానికి నివేదిస్తారు. వాటిని సానుభూతితో పరిశీలించాలి. దేశ ఆర్థిక స్థితి చాలా గడ్డుగా వుందని ప్రజలు గ్రహించాలి. ఆర్థికరంగంలో కొంత ప్రగతి సాధించబడింది. ఇది శుభప్రదం.

నేను చాలసార్లు మధుర సందర్శించాను. ఈసారి ఏ రాజకీయపు పని మీద రాలేదు. తమిళ మహాసభలకు వచ్చిన మేధావులకు వందన మాచరించాలనే వచ్చాను. మధుర చరిత్రాత్మకమయిన, సుందరమయిన నగరం. అధ్యయనాలకు, భిన్నమతాలకు కేంద్రం. ప్రజలు రాజకీయంగా చైతన్యం గలవారు. కాంగ్రెసు(ఇం) పార్టీ ఎల్లప్పుడు రైతులు, కార్మికులు, వెనుకబడిన తరగతుల ప్రజలకు అండగానే నిలుస్తున్నది.

జాతీయ భద్రతా ఆర్డినెన్సును రాజకీయ పార్టీలపై ప్రయోగించడానికి జారీ చేయలేదు. పంథ వ్యతిరేక శక్తులపై మాత్రమే జారీ అయింది. ప్రజలు ఇలాంటి వారి మాటలంగా చాలా అవస్థలు పడుతున్నారు. ఆర్డినెన్సు వారికి సమస్యలు పోయినా ఇది అవసరమయింది. ఎందుకంటే కొందరికి ఏది సముచితమో తెలియడం లేదు.''

శ్రీమతి గాంధి కార్యకర్తలకు తమిళంలో "వణక్కం" (నమస్కారం) చెప్పారు.

తమిళ సంస్కృతి ప్రదర్శన

శ్రీమతి గాంధి ప్రత్యేకంగా నిర్మించబడిన వేదిక నుంచి తమిళ సంస్కృతి, చరిత్ర వాటి మనోహరమయిన ప్రదర్శన తిలకించారు. మహాసభల సందర్భంగా పూరేగింపులో ఇది ఒక భాగం. అనంతరం జనం దీనిని చూశారు. కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. వి. స్వామినాథన్, ముఖ్యమంత్రి శ్రీ రామచంద్రన్ తదితరులు కూడా వేదికపై నుంచి తిలకించారు. ఒక హెలికాప్టరు ఈ పూరేగింపును సినిమాగా తీసింది. ప్రజలు ఇండ్ల కప్పుల పైన, చెట్ల పైన ఎక్కి చూశారు.

ప్రధానమంత్రి దీనిని ఎంతో ఆసక్తితో చూశారు. పూరేగింపు ముందుభాగంలో ఐదు ఏనుగులు నడిచాయి. 25 చిత్రపటాలు పూరేగింపులో ప్రదర్శించారు. వాటిలో ఒకటి కీ. శే. అన్నాదురై ప్రతిభను, సేవలను చాటుతున్నది.

ప్రధానికి నల్లజెండా ప్రదర్శన: ఒకని అరెస్టు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడకు రాగానే విమానాశ్రయంలో ఆమె ఎదుట నల్లజెండా ప్రదర్శించడానికి ప్రయత్నించిన గుర్తు తెలియని ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

హైదరాబాదు, జనవరి 10 :

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య మాజీ మంత్రి కీ. శే. శ్రీ కె. వి. నారాయణరెడ్డి నివాసానికి వెళ్ల ఆయన భౌతికకాయంపై పూలమాల సంచారు.

భారత్-భూటాన్‌ల మధ్య త్వరలో విమాన సర్వీసు

న్యూఢిల్లీ, జనవరి 10:

భారత్—భూటాన్ మధ్య విమాన ప్రయాణాలు త్వరలో ప్రారంభమవుతాయని భూటాన్ రాజు శ్రీ జిగ్మి సింగ్యి వాంగ్‌చుక్ విలేకరులకు చెప్పారు. రెండు దేశాలు దీనికి సంబంధించిన వివరాలను రూపొందించాయి. త్వరలో ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి.

ఆగ్రా వెళ్లడానికి ముందు శ్రీ జిగ్మి విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రితో తమ చర్చలు సంతృప్తికరమని రెండు దేశాల మధ్య బంధాలు ఇంకా పటిష్టం గావించాయని తెలిపారు.

రాష్ట్రపతి శ్రీనీలం సంజీవరెడ్డి, విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, త్రివిధ దళాధిపతులు విమానాశ్రయం వద్ద ఆయనకు వీడ్కోలు చెప్పారు. శ్రీ జిగ్మి ఇవాళ శ్రీ పి. వి. తో విదేశ రాజ్యాధిపతుల సమావేశం గురించి చర్చించారు. వ్యవసాయ మంత్రి శ్రీ రావుబీరేంద్రసింగ్ కూడా భూటాన్ రాజును కలుసుకున్నారు.

విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ వైతుకడానికి సమాన్‌కోటకు పంపబడినట్టు పోలీసు వర్గాల వారు తెల్పారు.

వైమానికదళం అధికారి కుమారుడు అదృశ్యం

న్యూఢిల్లీ, జనవరి 10 :

వైమానిక దళానికి చెందిన సీనియర్ అధికారి ఎయిర్ మార్షల్ డి. ఆర్. పఠూర్ కుమారుడైన మాస్టర్ లండిన పఠూర్ జాడ తెలియడం లేదు. ఢిల్లీ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. మాస్టర్ పఠూర్ వయస్సు 12 ఏళ్లు.

పోలీసు బృందం ఒకటి మాస్టర్ పఠూర్ వెతకడానికి సమాన్‌కోటకు పంపబడినట్టు పోలీసు వర్గాల వారు తెల్పారు.

కప్పగంతుల లక్ష్మణశాస్త్రి మృతి

హైదరాబాదు, జనవరి 10 :

ప్రఖ్యాత ఫింపస్కృతాంధ్ర విద్వత్కవి, బహు భాషాకోవిదుడు, విద్యాకళా మాజీ డెప్యూటీ డైరెక్టరు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి శనివారం రాత్రి 8.30 గంటలకు గుండెపోటు వల్ల మరణించారు. ఆయన వయస్సు డెబ్బై సంవత్సరాలు.

ఆయనకు దేశంలోని వివిధ సంస్కృత సంస్థలతో సంబంధం ఉన్నది. బిల్హణ విక్రమార్క చరిత్ర ముప్పుగు కావ్యాలను ఆయన తెలుగులోకి అనువదించారు. మహాభారతాన్ని యథాతథంగా తెలుగు పద్యంలో చాలా వరకు వ్రాశారు. ఆయనకు మదింధ్ర మహాకవి, ఆంధ్ర బిల్హణ ముప్పుగు బిరుదులు ఉన్నాయి.

ప్రపంచ తెలుగు మహాసభలో ఆంధ్ర ప్రభుత్వం, పలు సంస్థలు ఆయనను సన్మానించాయి. భువన విజయాలలో ఆయన తరచు భట్టుమూర్తి పాత్రను ధరించేవారు. వాణీ సంస్కృత నిత్యవిద్యాలయంలో ఆయన గౌరవ ఆచార్యులుగా ఉన్నారు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. అంత్యక్రియలు రేపు మధ్యాహ్నం జరుగుతాయి.

ముఖ్యమంత్రిపై కరుణానిధి దావాకు అనుమతి నిరాకరణ

మద్రాసు, జనవరి 10:

ముఖ్యమంత్రి చేసిన కొన్ని ప్రకటనలు అధారంగా లయనస్సై పరువునష్టం దావా వేయడానికి డి. ఎం. కె. అధ్యక్షులు శ్రీ కరుణానిధికి ప్రభుత్వం అనుమతి నిరాకరించింది.

ప్రభుత్వ ప్రధానార్యదర్శి పేర వ్రాసిన లేఖలో ఆయన అనుమతి కోరారు.

కార్టూన్ స్కెచ్

"ధాన్య సేకరణ బాగా జరిగినట్టుంది - మాకు కాస్త చౌకగా అమ్ముతారా?"

అధిష్ఠానవర్గం కోరితే తప్ప మంత్రుల సంఖ్య తగ్గదు: అంజయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10 :

రాష్ట్రంలో పెద్ద మంత్రి వర్గం ఏర్పాటు చేయవలసి వచ్చిన అవసరం గురించి కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలు, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధికి వివరించి, ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య శనివారం ఉదయం ఇక్కడకు తిరిగివచ్చారు. విమానాశ్రయంలో పలువురు మంత్రులు, శాసన సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు చలిని లెక్కపెట్టకుండా ముఖ్యమంత్రికి స్వాగతం పల్కారు.

తమంతట తాముగా మంత్రుల నెవరినీ తొలగించబోమని శ్రీ అంజయ్య పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు. ఈ విషయంలో ఏ నిర్ణయాన్ని అయినా పార్టీ అధిష్ఠాన వర్గం మాత్రమే తీసుకో గలదని ఆయన స్పష్టం చేశారు.

తాము చెప్పవలసినదంతా అధిష్ఠాన వర్గానికి వివరించి చెప్పామని, అధిష్ఠాన వర్గ నిర్ణయానికి తాము కట్టుబడి వుంటామని శ్రీ అంజయ్య తెల్పారు.

"నాకు శ్రీమతి ఇందిరా గాంధి పట్ల విశ్వాసం వుంది. ఆమెకు నాపై విశ్వాసం వుంది. నేను ఆమెకు విధేయుడుగా వున్నాను. నేను ఎక్కడైనా పొరబాటు చేస్తే ఆమె చక్కదిద్దుతారు" అని శ్రీ అంజయ్య పేర్కొన్నారు.

ఆలాగే కేంద్ర నాయకులందరితో తాము సత్సంబంధాలు నెరుపుకుంటున్నట్లు, వారంతా తమపట్ల బాగా వున్నారని శ్రీ అంజయ్య చెప్పారు.

విమానాశ్రయంలో తాము విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నర్సింహారావును కల్సుకున్నామని, అస్వస్థతతో బాధ పడుతున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్‌ను పరామర్శ చేశామని శ్రీ అంజయ్య తెల్పారు. తాము శ్రీమతి ఇందిరా గాంధితో జరిపిన చర్చల్లో ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) పునర్వ్యవస్థీకరణ కూడా చర్చకు వచ్చిందని శ్రీ అంజయ్య తెలియజేశారు. పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ వి. వి. అంజయ్య మంత్రి వర్గంలో చేరినందున, పార్టీ పదవికి తగిన వ్యక్తిని తాము ఎంపిక చేయవలసి వుందని శ్రీ అంజయ్య అన్నారు.

పి. సి. సి. (ఐ) అధ్యక్ష పదవికి సమర్థుడు, ప్రతిభావంతుడైన పారశుడు లేదా ముస్లిం నాయకునికోసం తాము అన్వేషిస్తున్నామని శ్రీ అంజయ్య పేర్కొన్నారు.

తాము ఇప్పుడు ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం, సంజయ్ గాంధి అయిదు సూత్రాల కార్యక్రమాన్ని చురుకుగా భారీ ఎత్తున అమలు చేయగలమని ముఖ్యమంత్రి అన్నారు. దుర్భిక్షం, వరద దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు అమలుసుకూడా తాము పర్యవేక్షించనున్నట్లు ఆయన తెల్పారు. దుర్భిక్షం, వరద దెబ్బతిన్న ప్రాంతాల్లో తాము పర్యటించనున్నట్లు, ఆయన చెప్పారు.

పార్టీ, మంత్రులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు కలసి కట్టుగా క్రమ శిక్షణతో పని చేయాలని ప్రధాన మంత్రి తమకు హితవు చెప్పారని, అందుకు తాము చిత్తశుద్ధితో కృషి చేస్తామని శ్రీ అంజయ్య వివరించారు.

ఫిబ్రవరి 2న ప్రధాని రాక

ఫిబ్రవరి 2వ తేదీన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి హైదరాబాద్ వస్తారని శ్రీ అంజయ్య తెల్పారు. రామకృష్ణ మిషన్‌వారు ఇక్కడ ఏర్పాటు చేసే కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొంటారు. హైదరాబాద్‌లోను, మెదక్ లోక్‌సభ నియోజక వర్గంలోను ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో కూడా శ్రీమతి గాంధి పాల్గొంటారు.

లారీ ప్రమాదాలపై దర్యాప్తు

ఇటీవల జరిగిన లారీ, బస్ ప్రమాదాలు గురించి ప్రభుత్వం దర్యాప్తు చేస్తుందని, భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు చర్యలు గైకొంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. మెదక్ జిల్లాలో శుక్రవారం ఒక లారీ చెట్టును ఢీకొనగా 13 మంది మరణించారు. కొడిరోజుల క్రితం నిత్యార్థులు జిల్లాలో ఒక ఆర్. టి. సి. బస్సు బావిలో పడగా తొమ్మిది మంది మృతి చెందారు

మోటార్ వాహనాల నిబంధనలను కట్టుదిట్టంగా అమలుచేస్తామని శ్రీ అంజయ్య చెప్పారు. ఈ సందర్భంలో విధులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోగలమని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

నిన్న మెదక్ జిల్లాలో జరిగిన లారీ ప్రమాదంలో క్షతగాత్రులను పరామర్శించి ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. వరణించిన ఒక్కొక్క వ్యక్తి కుటుంబానికి రు. 2 వేలు, తీవ్రంగా గాయపడిన వ్యక్తులకు రు. 500 చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.



తపాలాశాఖ ఉద్యోగాల్లో 3 శాతం అంగవికలురకు కేటాయింపు

న్యూఢిల్లీ, జనవరి 10

తంతితపాలాశాఖలో 3 శాతం ఉద్యోగాలను అంధులు, బధిరులు, అంగవికలురకు కేటాయించారు. తంతి తపాలాశాఖ ఈ మేరకు ఒక అధికార ప్రకటన జారీ చేసింది.

అంధ, బధిర, అంగవికలుర నిమిత్తం రిజర్వు చేయబడిన పోస్టులలో క్లర్కులు, సార్టర్లు, లిస్ట్ మెన్, (డాస్ట్ మెన్), పోస్టేజ్ గార్డ్, టెలిఫోన్ ఆపరేటర్ ఉద్యోగాలు వున్నాయి.

రైలు స్టేషన్లు, బస్ టెర్మినల్‌లు, పార్కులు, తదితర జనసమ్మర్దంగల ప్రాంతాలలో పబ్లిక్‌కాల్ ఆఫీసులను ప్రారంభించి, వాటి నిర్వహణను వికలాంగులకు అప్పగించాలని కూడా తంతితపాలా శాఖ నిర్ణయించింది. ఈ పబ్లిక్ కాల్ ఆఫీసులనుండి పోనీచేసే వారి నుండి వసూలు చేసే అద్దరూపాయిలో తంతితపాలా శాఖకు చెల్సించవలసిన 30 పైసలు పాను మినహా 20 పైసలు అపబ్లిక్ కాల్ ఆఫీసును నిర్వహించే వికలాంగుడికి మిగులుతుంది. వికలాంగుల నిమిత్తం నిర్వాటు చేసే ఈ పబ్లిక్ కాల్ ఆఫీసులకు కావలసిన టెలిఫోన్ బూత్‌లు, టెలిఫోన్‌లు, బస్ షెల్టర్లను తంతితపాలాశాఖే సమకూర్చనుంది. వికలాంగుల అంతర్జాతీయ సంవత్సరం సందర్భంగా తంతి తపాలాశాఖ ఉద్యోగుల కిట్టీ నగదు నుండి వెచ్చించి ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన తెల్పారు.

ప్రపంచ బ్యాంకు సహాయంతో

దక్షిణ మధ్య రైల్వే

బహిరంగ వేలం ప్రకటన

తేది: 6—1—81.

ఈ దిగువ ప్రదేశాలలో క్లెయిము చేయకుండా, డెలివరీ కాకుండా మరియు ఎవరికీ సంబంధించకుండా పడివున్న వస్తువులు & పార్శెళ్లు ఈదిగువ తెల్పిన తేదీలలో ఉ. 11 గం. కు బహిరంగ వేలం ద్వారా అమ్మబడును.

1. వరంగల్ — వస్తువులు మరియు పార్శెళ్లు 30—1—81 నాడు.
2. సికింద్రాబాద్ — వస్తువులు 27—1—81 నాడు.
3. సికింద్రాబాద్ — పార్శెళ్లు 28—1—81 & 29—1—81 (ఉత్తర్వుతో)

సీనియర్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్, సికింద్రాబాద్.

PUB 464/80-81

Andhra Pradesh State Electricity Board

నోటిఫికేషన్

ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసు I, వాంపల్లి, హైదరాబాద్ పరిధిలోనికి వచ్చు ఎ1, ఎ2, ఎ3, ఎ4, బి1, బి2, బి1, బి2, ఇ1, ఇ2, మరియు ఎస్ సర్కిల్స్‌తో ముందుగా విడ్డయించబడివున్న వెంబర్స్‌గల వినియోగదారులకు రెండుమ్మాలుగా తెలియజేయునదేమనగా వెంకటి వినియోగపు బిల్లులను డెలివరీ చేసేందుకుగాను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు మెసర్స్. పర్సనల్ & ఇండస్ట్రియల్ సర్వీసెస్ (ప్రై) లిమిటెడ్‌ను నియమించింది. ఈ సంస్థ తమ డెలివరీ అసిస్టెంట్లద్వారా బిల్లులను వినియోగదారుల ఆవరణలో వినియోగదారులకు లేదా వారి ప్రతినిధులకు స్వతంత్రంగా డెలివరీ ఇచ్చి, బిల్లు ముట్టినట్లు వారినుండి రసీదు పొందుతారు.

వినియోగదారులకు బిల్లులు సక్రమంగాను లభ్యమయ్యేందుకు చేపట్టిన చూసేందుకుగాను ఈ పద్ధతి ప్రవేశపెట్టబడింది. దీనివలన వినియోగదారులు బిల్లులను గడువులోగా బోర్డువారి కౌంటరులోగాని, లేదా నిర్దేశిత స్థానిక బ్యాంకులోగాని చెల్లించడానికి వీలగును మరియు దీనివలన సకాలంలో బిల్లులు చెల్లించడంవలన సర్చార్జీకి అవకాశం ఏర్పడుట, ఒకవేళ విధించడం వంటివి జరుగకుండా చూసుకోవచ్చు.

బిల్లులను డెలివరీ చేసే డెలివరీ అసిస్టెంట్లకు గుర్తింపుకార్డులు ఇవ్వబడినాయి. ఫోటోగ్రాఫ్‌లోనున్న మెసర్స్. పర్సనల్ & ఇండస్ట్రియల్ సర్వీసెస్ (ప్రై) లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్ వారి ముద్ర మరియు సంతకం వుంటుంది. ఈ డెలివరీ అసిస్టెంట్లు కేవలం బిల్లులు డెలివరీ ఇచ్చి వినియోగదారులనుండి ముట్టినట్లు రసీదు పొందవలసి వుండును. అంతేగాని వినియోగదారులనుండి బిల్లు మొత్తాలు వసూలుచేయరాదు. ఒకవేళ ఏ వినియోగదారుడైన డెలివరీ అసిస్టెంట్లకు సొమ్ము చెల్లించినచో, అది అనధికార చెల్లింపు వగుతుంది. మరియు దీనికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఎట్టి బాధ్యత వహించదు.

కనుక వినియోగదారులు డెలివరీ అసిస్టెంట్లతో సహకరించి, వీరిచే బిల్లు అందినట్లు ఇవ్వబడిన రసీదు పరంపైన సంతకంచేసి తీసుకోవలసిందిగా కోరుకున్నాము.

డెలివరీ అసిస్టెంట్లచే ఇవ్వబడిన బిల్లు గురించి ఏదేని వివరాలు కావలసినచో వినియోగదారులు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసు I, స్టేషన్ రోడ్, వాంపల్లి, హైదరాబాద్‌వారి కౌంటరుద్వారాగాని, స్వయంగాగాని లేదా పోస్ట్ నెం. 42092 పైగాని సంప్రదించవలెను.

(సం) జి. సుందర్ రాజ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్ సర్కిల్, సిటీ,
హైదరాబాదు.

DIPR No. 35/C3/Advt./II/80

ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

(రాష్ట్రప్రభుత్వ యూజమాన్య సంస్థ)
డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌వారి కార్యాలయపు ఆవరణలో,
పైపైదాద్, హైదరాబాద్—500004 (ఫోన్: 36415).

టెండరు నోటీసు నెం. 21/10.81 తేదీ 26.12.80

ఈ క్రింద గల పనులు చేయుటకై యిటువంటి స్వభావంగల పనులను చేపట్టుటకు అనుభవంగలిగివుండి కాలం 7వందు తెలిపిన తరగతి లేదా, అంతకు తరగతిలోగల కాంట్రాక్టర్లు ముఖ్యంగా పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లనుండి మరియు రేటుగల సంస్థల నుండియు, మరియు మేనేజింగ్ డైరెక్టర్ (ఏ. పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారిచే అంగీకరింపబడు కాంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు మేనేజింగ్ డైరెక్టర్, ఏ. పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్—500004 వారిచేగాని లేదా వారిచే అధికారం యివ్వబడిన ఏ యితర అధికారిగాని తేది 24—2—81 నాడు సు. 2 గం. వరకు పై వారి కార్యాలయందు అందుకొనబడి, అదేరోజున మ. 2.30 గం. లకు ఆ సమయంలో హాజరైన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు స్వభావం	ధరావతు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు (తిరిగివ్వబడదు)	టెండరు షెడ్యూల్లకై దరఖాస్తులందు కొను ఆఖరుతేది	కావలసిన రిజిస్ట్రేషన్ తరగతి	టెండరు షెడ్యూల్లు జారీచేయబడు ఆఖరు తేది	కాంట్రాక్టు పని విలువ
1	2	3	4	5	6	7	8	9
1.	కృష్ణాజిల్లా, కోటాడుపేట 1 ఎస్.డి., 1 హెచ్.సి. 11 పి. సి. క్వార్టర్ల నిర్మాణం.	ఎల్.ఎస్ టర్న్‌కీ బేసిస్.	రు. 2040	రు. 100	6.2.81	III తరగతి & అంతైన.	16.2.81 నుండి 18.2.81	9 నెలలు.
2.	కృష్ణాజిల్లా, నాగాయలంకపేట 1 ఎస్.డి., 1 హెచ్. సి. 10 పి.సి.సి క్వార్టర్లు నిర్మాణం.	టిటో	2820	100	—టిటో—	—టిటో—	—టిటో—	టిటో
3.	గ్రీకాకుళంజిల్లా, బొబ్బిలిపురం పేట 1 ఎస్. డి., 2 హెచ్. సి. అండ్ 18 పి.సి.సి క్వార్టర్లు నిర్మాణం.	టిటో	2400	100	—టిటో—	—టిటో—	—టిటో—	టిటో
4.	గ్రీకాకుళంజిల్లా, నరసన్నపేటపేట 1 పి.డి. అండ్ 8 పి.సి. క్వార్టర్ల నిర్మాణం.	టిటో	1700	100	—టిటో—	—టిటో—	—టిటో—	6 నెలలు
5.	గ్రీకాకుళంజిల్లా, ఆముదాల వలస పేట 1 ఎస్.డి అండ్ 2 పి. సి. సి క్వార్టర్లు నిర్మాణం.	టిటో	700	100	—టిటో—	—టిటో—	—టిటో—	3 నెలలు

1. టెండరు డాక్యుమెంట్ల పర్చేజ్‌కు దరఖాస్తులు మేనేజింగ్ డైరెక్టరు చిరునామాకు పంపవలెను. వీటితోపాటు టెండరు షెడ్యూల్ ఖరీదుక్రింద మేనేజింగ్ డైరెక్టర్, ఏ. పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్‌పేర్న ఏదేని షెడ్యూల్డ్ బ్యాంకునుండి డిమాండ్ డ్రాఫ్టు జతపరచి పంపవలెను. ఈ విషయంలో గాడు అంగీకరింపబడదు.
2. టెండరు షెడ్యూల్లకై పంపు ప్రతిదరఖాస్తుతోపాటు రిజిస్టర్డ్ కాంట్రాక్టరుగా తెలుపు నిదర్శన పత్రము మరియు గత మూడేండ్ల కాలంలో ఈ తరహాపని నిర్వహణలో మంచిగా అనుభవం కూడు నిదర్శన పత్రములను జతపరచి పంపవలెను. లేనిచో దరఖాస్తులు తిరస్కరింపబడును.
3. ఏ కారణంచేనైనా గడువు లేని నిడు చేరిన దరఖాస్తులు పరిశీలింపబడవు.
4. టెండరు షెడ్యూల్లు పోస్టుద్వారా పంపబడవు. టెండరు షెడ్యూళ్ళ ఖరీదుక్రింద చెల్లించిన సొమ్ము వాపసు చేయబడదు. మరియు తరువాత నిడువరు లేదా వారి ధరావతు సొమ్ము జప్తుచేయడంగాని జరగదు.
5. టెండరు షెడ్యూలు పర్చినవిధంగా నిర్ణీత రేటు ధరావత్తు సొమ్ము లేకుండా పంపబడిన టెండర్లు అచ్చిరంగా తిరస్కరింపబడును.
6. టెండర్లు అంగీకరించుటకై నిర్ణయించిన గడువులేని ఎదురుచూడని ఏదేని కారణాచేత టెండర్లు తదుపరి పని దినమున నిర్ణయించిన వేళలో తీసుకొనబడును.
7. టెండర్లను సీలుచేసిన కవరులో కుడి పైభాగాన టెండరు నోటీసు నెం. మరియు, టెండరుదారుని పేరును తెలియపర్చి చిరునామా క్రింద పంపరాదని పంపవలెను.
8. టెండరు షెడ్యూల్లు జారీచేసి స్వీకరించుటకై టెండరుదారునికిగల స్థానిక గురించి సంతృప్తి చెందని పక్షంలో టెండర్లు పరిశీలన సమయంలో ఏదేని టెండరును లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారం మేనేజింగ్ డైరెక్టరు, ఏ. పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి గలదు.

మేనేజింగు డైరెక్టరు.

DIPR No. 10/C3/Advt-II/80

ప్రజల సమస్యలపై స్టేట్ బాంకి సిబ్బంది ఆందోళన

విశాఖపట్నం, జనవరి 10: లాభార్జనాపరులు, అక్రమ నిల్వదారులు, కల్తీ వ్యాపారుల కార్యకలాపాలను నిరోధించి ధరల పెరుగుదలను అరికట్టనివిషయంలో ప్రభుత్వ విధానాలకు నిరసనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సిబ్బంది సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ప్రారంభించాలని నిశ్చయించింది.

రాష్ట్రంలో అన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో ఈ సంఘంక్రింద పనిచేయుచున్న సిబ్బంది, గుమాస్తాలకు చెందిన 8500 మంది సభ్యులున్నారు. ఈ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీ నరసయ్య ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, జాతీయ భద్రతా చట్టం, వార్తా పత్రికలపై అదుపులువంటి సమస్యల విషయంలో తమ యూనియన్ వహించి వురుకోదని పేర్కొనారు.

రాష్ట్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో పెండ్యుమంది సిబ్బంది తక్కువగా ఉన్నారని ఆరోపిస్తూ, బ్యాంకు సిబ్బందికి బోనస్, రుణాల పెంచింపు, గృహ నిర్మాణం, పించను పథకాలు యాజమాన్యం చేపట్టకపోవడంపట్ల, ఆయన విలేకరులకు సమర్థవంతమైన, వాస్తవమైన వర్తమానంను అందించడానికి స్టేట్ బ్యాంకులో అధునాతనమైన పద్ధతులు చేపట్టాలని, పురాతన పద్ధతులకు స్వస్తి చెప్పాలని ఆయన అన్నారు.

ధనవంతులకు, పెట్టుబడిదారులకు మాత్రమే 85 శాతం రుణాల నిస్తున్నారని బ్యాంకు కేవలం పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నదని ఆయన విమర్శించారు.

పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు వంటి పెద్ద మనుష్యులు కిట్చిన రుణాలలో 65 శాతం వసూళ్ళు కావడం లేదని, సుమారు 12 కోట్ల రూపాయలను రాని బాకీ భారాలో చేర్చడం జరిగిందని ఆయనచెప్పారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1979లో 200 కోట్ల రూపాయల మేరకు లాభం గడించిందని, కాని 14 లక్షల రూపాయలు మాత్రమే లాభంగా చూపించిందని అంటూ, ఈవిధంగా ప్రకటించని లాభాలు కొన్ని కోట్ల రూపాయలుంటాయని ఆయన తెలిపారు. (పి. వ.)

హైదరాబాదులో ప్రారంభమైన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఆర్.టి.సి. పెవిలియన్‌కు ఆర్.టి.సి. జనరల్ మేనేజరు శ్రీ పి. జగన్‌మోహన్ ప్రారంభోత్సవం చేశారు.

అస్సాం ప్రభుత్వానికి హైకోర్టు నోటీసు

గౌహతి, జనవరి 10: అస్సాం ప్రత్యేకాధికారాల చట్టం రాజ్యాంగ విరుద్ధమయినదా ప్రకటిస్తూ రిట్ ఎందుకు జారీ చేయరాదో సంజాయిషీ ఇవ్వాలని, హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ దంబారు పాటక్ ఈ దాఖా వివారిస్తున్నారు. ప్రభుత్వానికి రెండు వారాలు గడువు ఇచ్చారు.

జోర్హట్ దిన పత్రిక జన్మభూమి సంపాదకుని తరపున శ్రీ ప్రశాంతమాల్ గోస్వామి ఈ చట్టాన్ని సవాలు చేశారు. ప్రభుత్వం దీనిని దుర్వినియోగ పరచిందని, పత్రికా స్వేచ్ఛను అణచి వేసిందని వాదించారు. పి.టి.ఐ. ఇచ్చిన వార్తలను 'డైలీ' జన్మభూమి ప్రచురించకుండా అటంకం కల్పించబడిందని, అవే వార్తలు దేశంలో ఇతర దిన పత్రికలు స్వేచ్ఛగా ప్రచురించాయని తెలిపారు. ప్రి—సెన్సర్‌షిప్ మౌఖికంగా తమకనాడు బంద్ వార్త ముద్రించబడకుండా అవరోధం కల్పించారని, అదేవిధంగా జార్జి ఫెర్నాండెజ్ పత్రికా గోష్ఠి వివరాలు కూడా ప్రచురణ కానివ్వలేదని వివరించారు.

సమాచారశాఖ జిల్లా అధికారిని పి.టి.ఐ. వార్తలు వ్యాఖ్యానం లేకుండా ప్రచురణ కానివ్వాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అవి పౌర భద్రతకు భంగం కలుగనివిధంగా వుండాలని అంగీకరించింది.

అందరికీ అస్వస్థత

బెంగుటూరు, జనవరి 10: కర్ణాటకలోని ఒక గ్రామ ప్రజలందరూ దాదాపు పిట్టలవరిస్థితి చేరుకున్నారు. ఈ గ్రామం మొత్తం పదేళ్ళక్రితం ఒక పోలీ పైబర్ ఫ్యాక్టరీ పెట్టారు. దానివల్ల నీరు కలుషితమై గ్రామస్థుల ఉదరకోశం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

ఈ గ్రామం ఇక్కడికి 275 కిలోమీటర్ల దూరంలో తుంగభద్ర ఒడ్డునవుంది. గ్రామంపేరు వాల్వాగలు ఈ గ్రామంలో వెయ్యిమంది వున్నారు. వీరందరినీ ఇక్కడి నుండి తరలించాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తోంది.

బయటికి వదిలే నీటిని శుద్ధి చేయలేమని, గ్రామస్థులను ఖాళీ చేయించడానికయ్యే ఖర్చును భరించమని ఆ కంపెనీని కోరినట్లు కర్ణాటక ఆరోగ్య మంత్రి శ్రీ ఏ. కె. అబ్దుల్ సమద్ తెలిపారు.

మద్రాసు బంద్ విఫలం

మద్రాసు, జనవరి 10: శుక్రవారంనాడు సగుస్తున్న బి అండ్ సి మిల్స్ మూసివేతకు నిరసనగా జరుగు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన 'బంద్' ప్రభావం అంతగా ఎక్కడా కనిపించలేదు. నగరంలోను, చెంగల్పట్ జిల్లాలోను బస్సు జీవనం మామూలుగానే సాగింది.

మిల్లు వున్న ఒకేరి ప్రాంతంలో దాళ్ళు విసిరిన సంఘటన జరిగింది. 14 గురు అరెస్టయారు. తమిళ మహిళల నందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పారిశ్రామిక సంస్థలు మూసివేయబడాయి. కేంద్ర ప్రభుత్వ, కార్యాలయాలు మామూలుగానే పని చేశాయి. రైలు, బస్సు సర్వీసులకు అంతరాయం కలుగలేదు. పోర్టులు, విమానాశ్రయాలలో 90 శాతం హాజరయారు. పనులు సాధారణంగానే సాగిపోయాయి. పోలీసు గస్తీ ఏర్పాటు చేయబడింది.

ఈ మిల్స్‌లో 13 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. కార్మికవాడలో 'బంద్' విజయవంతమని కార్మిక నాయకులు చెప్పారు.

కువైట్ చమురు ధర హెచ్చింపు

లండన్, జనవరి 10: కువైట్ చమురు ధరలను వాయిదాలద్వారా పెంచవలసున్నది. అవిధంగా తన ఆదాయం తగ్గుతుందని తెలియబరచింది. ఇటువంటి ధర బారెల్ 1 కి 35వ్వర డాలర్లు. ఈ విషయం వెస్టర్న్ ఆయిల్ కంపెనీ వర్గాలవారు చెప్పారు.

భారతీ ఆహార సంస్థ

రీజనల్ ఆఫీసు, ఎ. పి. 1 వ అంతస్తు, హౌసింగ్‌బోర్డు బిల్డింగ్, మినోరిటీస్ బిల్డింగ్స్ పెనుక, ముషీరాబాద్ రోడ్, హైదరాబాద్—1.

నెం. S&C 13 (29)/80—Cont. II C—2 తేది: 6—1—1981

టెండరు నోటీసు

ది. 25—2—1981 నుండి లేదా ఆ తదుపరి నిర్ణయించబడు తేదీనుండి రెండేండ్ల పాటు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మోదీనగర్ రైస్‌మిల్స్, నెల్లూరువద్ద ఆహార ధాన్యాలను హ్యాండ్లింగ్‌చేయుట మరియు రవాణా చేయుటకు కాంట్రాక్టర్లుగా నియమించబడుటకై సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారములుకొనగల (ఇవ్వబడు నూర్చబడవు). రు. 15—71 (తిరిగివ్వబడదు) చెల్లించి సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ నుండిగాని లేదా డిస్ట్రిక్టు మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నెల్లూరు నుండిగాని ఏ పనిదినమునైన ఉ. 11 గం. నుండి సా. 4 గం. మధ్య ది. 31.1.1981 వరకు పొందవచ్చును.

భర్తీచేసిన టెండర్లతోపాటు ధరావత్తుసొమ్ము క్రింద రు. 4200 (నాలుగువేల రెండు వందల రూపాయలు) లను సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పేర్న డిమాండ్ డ్రాఫ్టును పొంది టెండరులో జతపర్చి పై చిరునామాకు ది. 2.2.81 మ. 3 గం. కు లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. సరియు టెండర్లు అదేరోజున మ. 3.30 గం. కు తెరువబడును. ధరావత్తు సొమ్ము లేకుండ పంపబడు టెండర్లు మరియు షరతులలోగా కూడిన టెండర్లు తిరస్కరింపబడును. విజయముపొందిన టెండరుదారుడు సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రు. 21,000 (ఇరువది ఒక్కవేల రూపాయలు) లను టెండరు అంగీకరించిన బహుమానంగా జమకట్టవలెను. అయితే సెక్యూరిటీ డిపాజిట్‌లో 50 శాతం సొమ్మును ఒకే మొత్తంగా నిర్ణీత గడువులోగా చెల్లించుటకున్ను, మిగిలిన సొమ్ము ఈ కాంట్రాక్టుకు సంబంధించి ప్రతి అనుమతించిన బిల్లునుండి 5 శాతం వంతున మినహాయించుకొనుటకు వీలు కల్పించబడినది.

సీనియర్ రీజనల్ మేనేజర్.

పోలీసుల పై ప్రభుత్వ అజమాయిషీ: జైల్‌సింగ్ సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 10: పోలీసు వారిపై రాజకీయచేత్తల అజమాయిషీ ఉండరాదన్న మాటను దేశీయాంగ మంత్రి శ్రీ జైల్‌సింగ్ తోసిపుచ్చారు.

జాతీయ పోలీసు సంఘం ఇట్టిసూచనను చేసిన్నది. ప్రభుత్వం సంఘం నివేదికలను పరిశీలిస్తున్నదని, కాని ప్రజా ఫిర్యాదులను ప్రభుత్వం పోలీసులకు నివేదించడంలాంటియ పరంగా జోక్యం కలిగించుకోవడమేనన్న వాదాన్ని తాను అమోదించలేనని శ్రీ జైల్ సింగ్ తెల్పారు.

ప్రజలను వేధించడంలో, స్వార్థప్రయోజనాల విషయంలో రాజకీయచేత్తలు, పోలీసుల మధ్య ఎటువంటి లాలూచీ ఉండరాదని ఆయన అన్నారు.

ఆరు సూత్రాల పథకం ప్రగతిపై సమీక్ష

హైదరాబాదు, జనవరి 10: ఆరు సూత్రాల పథకం క్రింద సమకూర్చబడిన నిధులతో చేపట్టిన వివిధ పథకాల ప్రగతిని కోస్తా ఆంధ్ర ప్రణాళిక, అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి సమీక్షించారు. పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఇచ్చిన నిధులతో పిలాలూరులో జనవాల మిల్లును ప్రారంభించే విషయమై ఆయన సభ్యులతో విపరంగా చర్చించారు. మిల్లును ప్రారంభించడంలో జరుగుతున్న ఆలస్యంపట్ల పలువురు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. 500 మందికి ప్రత్యేక జీవనాధారమవుతుందని కాని వారికి ఇంతవరకు పనులు ఇవ్వలేదు.

ఈ మిల్లును ప్రారంభించడానికి, జీవనం పొందిన వారికి ఉపాధి కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకొనబడతాయని మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జయభారతరెడ్డి సభ్యులకు హామీ ఇచ్చారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రు. 200 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని శ్రీ రామచంద్రారెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. చాలినన్ని నిధులు సమకూర్చాలని ప్రధానికి, కేంద్ర ఆర్థికమంత్రికి ప్రాయపడిన ముఖ్యమంత్రిని కోరడానికి సభ్యులు తీర్మానించారు. రాష్ట్రంలో ఆహార పుష్టి, తుపాను పరిస్థితులవల్ల దెబ్బ తిన్న ప్రజల ఇబ్బందులను తీర్చడానికి రాష్ట్రం వివిధ పథకాలను చేపట్టవలసి ఉన్నది. అందువల్ల కేంద్రానికి ఈ ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నారు.

కోస్తా ఆంధ్రలోని 52 తాలూకాలలో, తెలంగాణాలోని 68 తాలూకాలలో, రాయలసీమలోని 42 తాలూకాలలో అభివృద్ధి పథకాలను చేపట్టడానికి నిధులు సమకూర్చవలసిందిగా ముఖ్యమంత్రిని కోరడానికిసంఘం నిర్ణయించింది.

కాబూల్ చర్చలపై పి.వి. కి సాధ్యే వివరణ

న్యూఢిల్లీ, జనవరి 10: అఫ్గనిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ బబ్రకార్మల్‌తో ముఖ్యమంత్రి చర్చలు జరిపిన విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. డి. సాథే తిరిగి వచ్చారు. అఫ్గనిస్తాన్, ఇరాన్, పాకిస్తాన్‌లు త్రైపాక్షిక చర్చలు జరుపవచ్చని సూచనగా తెలుస్తున్నది.

శ్రీ కర్మల్ తదితర నాయకులతో శ్రీ సాథే వివరంగా చర్చలు జరిపారు. ఫిబ్రవరి 9 న ఇక్కడ జరుగనున్న విదేశ రాజ్యాల మహాసభ గురించి కూడా మాట్లాడారు. ఇప్పుడు తిరిగి రాగానే విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో శ్రీ సాథే మాట్లాడారు. కాబూల్ చర్చల వివరాలు తెలిపారు. కమిటీ ప్రతినిధి సమక్షంలో త్రైపాక్షిక చర్చలకు అఫ్గనిస్తాన్ సమ్మతించడం ఒక ముందడుగుగా భావించబడుతున్నది.

అమ్మకము

చేవలు పట్టుటకు అన్ని హంగులు గల మంచి కండిషనులోగల 32 అ. మెకనైజడ్ ఫిషింగ్ బోటు అమ్మకమునకు గలదు. సంప్రదించండి. ఫోన్: 411210 మద్రాసు లేదా 93, కళాక్షేత్ర కాలనీ, టెయింట్‌నగర్, మద్రాసు—90.

భూమి అమ్మకపు ప్రకటన

అనంతపురం పాత పూరులనందు గల శ్రీ దత్తాత్రేయస్వామి దేవస్థానము భూమి ఎస్. నం. 1957 విస్తీర్ణం 0—80 సెంట్లు గల దానిని శ్రీ ఎండోమెంటు కమీషనరుగారి D.Dis No.5—92/80/3ది1.4.80 ప్రకారము 25—1—1981 ఆదివారము ఉ. 9.30 గం. కు భూమియందే బహిరంగ వేలము వేయబడును. వివరములకు చేర్మెనుగారిని సంప్రదించవలయును.

ఇట్లు, చేర్మెను,
టి. వెంకటనరసయ్య,
దేవస్థానం కమిటీ,
తేది: 5—1—81 అనంతపురం.

కావలెను

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే నడుపబడు అగ్రికల్చర్ లోయర్, హయ్యర్ పరీక్షలకు తెలుగులో 2 నెలల శిక్షణ. 7th Pass(కామన్) To Degree Pass or Failed అయిన విద్యార్థిని విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వయసు తో నిమిత్తములేదు. ఈ కోర్సు పాస్ అయినవారికి క్రాప్ టీచర్స్‌గను, ఫీల్డ్ మన్‌గను ఫీల్డ్ అసిస్టెంట్స్‌గను సబ్ అసిస్టెంట్స్‌గను పనిచేసే వెసుకు, రూ. 450 జీతముపై గవర్నమెంటు ఉద్యోగులు పొందవచ్చును. ఉచితము: భోజనము, పుస్తకములు. రూ. 100 పైబడి వందు, మెరిట్ స్కాలర్ షిప్ రూ. 200 ఇవ్వబడును. పూర్తి వివరములకు, అప్లికేషన్లకు రూ. 2 ఎం. ఒ. పంపవచ్చును.

Principal, S.R.T. INSTITUTE, RAZOLE, E. G. Dt., (A. P.)

మెషినరీ

1001 వర్క్‌షాపు, ప్రింటింగ్ ప్రెస్‌లు, రంపపు మిల్లులు, యంత్రములు వెంటనే లభించును. నాణ్యతకు పూర్తి పూచీ గలదు. తక్కువవెలలువచ్చిమానుకొనినంతృప్తిచెందండి

Modi Machines
70, Armenian Street,
Madras-CCCC01. Phone: 24711

వైద్యము

CURE ASTHMA FOR EVER
'ఉబ్బస వ్యాధి శాశ్వత నివారణ'

ఉబ్బస వ్యాధిని శాశ్వతంగా నివారణ చేయబడును. వ్యాధి గ్రస్తులు నేరుగా గాని పోస్టుద్వారాగాని సంప్రదించవచ్చును.

డాక్టరు. ఎస్. పి. సుంకమ్మ, ఆర్.ఎం.పి., 56, 3వ క్రాస్, నాగప్ప బ్లాక్, బెంగుళూరు—560 021

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వారి కార్యాలయం,
ముషీరాబాద్, హైదరాబాద్—500020.

COS (CON)/DIS/55 10/80/SPD తేది: 30 డిసెంబర్ 1980

టెండరు నోటీసు

బొగ్గు నుసిని (Coal Ash) వార్షిక కాంట్రాక్టుమీద తొలుగోలు చేయుటకుగాను ప్రజలనుండి సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. 1980—81 సం. నందు స్థలములను ఎదురుగా చూపిన యీ క్రిందగల మందారు పరిమాణములు తీసికొని పొందినివుండును ఈ పరిమాణం 20% హెచ్చుగానైనను, లేదా తక్కువగానైనను వుండవచ్చును.

హైదరాబాద్—400 మె.టి. లు (మనూరుగా) బొగ్గునుసి (Coal Ash) కు సంబంధించిన టెండరు ఫారములకుగాను తీరిగి చెల్లబడని రు.10.45 (పదిరూపాయలు పదుపై పలుమాత్రం) లోబంగా చెల్లించిగాని, లేదా రు. 14 (పద్నాలుగు రూపాయలుమాత్రం మనియార్డరుద్వారాగాని చెల్లించి, కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, (కాంట్రాక్టులు) 1, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్— 500020 వారి మీద 1981 జనవరి 20 మరియు 1981 ఫిబ్రవరి 2 వ తేదీల మధ్య పొందవచ్చును.

టెండర్లతోపాటు రు. 500 (అయిదువందల రూపాయలు మాత్రం) ధరావత్తు సొమ్మును దాఖలువర్చవలెను. ధరావత్తు సొమ్మును చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్‌వారిపేర్న డిమాండు డ్రాఫ్టు/ లోకం ద్వారా చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

విజయం పొందిన టెండరుదారులు యీ క్రింద తెలిపిన విధంగా యీ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకొనే సందర్భంలో సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలెను.

హైదరాబాద్ — రు. 1000 (ఒక వేయి రూపాయలు మాత్రము)

కాంట్రాక్టునందు గల పరిమాణం కంటే అధనంగా వున్న పరిమాణంను అపరంగా మార్కెట్‌నందు అమ్ముకొను అధికారం ఈ కార్పొరేషన్ కలిగి వున్నది.

సీలుచేసిన టెండర్లు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (కాంట్రాక్టులు) I, వారి కార్యాలయం, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్— 500020 వారికి తేది 3—2—1981 నాడు మ. 2 గం.లకు ముందుగా చేరునట్లు పంపవలెను. వచ్చిన టెండరులు అదేరోజున మ. 3 గం. లకు పాల్గొనదగిన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

(సం) పి. జీర్,
చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్.

DIPR No. 44/C3/Advt-II/80

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

రీజనల్ హౌసింగ్ ఇంజినీర్ వారి కార్యాలయం
ఏ పి. హౌసింగ్‌బోర్డు, కర్నూలు రీజియన్, కర్నూలు

టెండరునోటీసు నం. 15/HD/RHE/KNL/79-80/12 తేది: 30.12.

టెండరు నోటీసు

ఈ క్రింద గల విడివిడి పనులు

డెమోక్రాటిక్ సోషలిస్టుల సభలకు కాంగ్రెస్(అ) హాజరుకావటం అనవసరం: అరసు

న్యూఢిల్లీ, జనవరి 10:

శ్రీ హెచ్. ఎస్. బహుగుణ యొక్క డెమొక్రాటిక్ సోషలిస్ట్ ఫోరం బొంబాయిలో జనవరి 23 నుండి నిర్వహిస్తున్న సభలకు తమ పార్టీవారు హాజరవడం అవసరమని తాము భావించడం లేదని కాంగ్రెస్ (యు) అధ్యక్షుడు శ్రీ దేవరాజ అరసు అన్నారు.

ఇందిరా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయాన్ని రూపొందించే నిమిత్తం శ్రీ బహుగుణ ఏర్పాటు చేస్తున్న ఈ సదస్సుకు కొందరు కాంగ్రెస్ వారు హాజరు కావలసుకున్నట్లు వచ్చిన వార్తల గురించి ఒక విలేకరి పత్రికాగోష్ఠిలో ప్రశ్నించగా శ్రీ అరసు పై విధంగా అన్నారు.

ఈ సభలకు హాజరయ్యే వారిపై పార్టీ క్రమశిక్షణ చర్య తీసుకుంటుందా అని ప్రశ్నించగా పార్టీవారు హాజరవడం అవసరం కాదని శ్రీ అరసు సమాధానం చెప్పారు. ఎవరయినా కొందరు హాజరయితే అప్పుడు ఏమి చేయాలో ఆలోచించగలమన్నారు.

శ్రీ బహుగుణ శ్రీ అరసును బెంగుళూరులో ఈ మధ్య కలుసుకున్నారు. తాము గ్రూహిస్తున్న కొత్తపార్టీ గురించి ఆయనతో చర్చించారు. కొత్తపార్టీ పెట్టాలా లేక అరసుకాంగ్రెస్‌తో కలిసి ఏర్పడ్డ ఒక పార్టీలో చేరాలా అనే విషయాన్ని కూడా ఈ సదస్సు నిర్ణయిస్తుందని ఆయన చెప్పారు.

తమ పార్టీయే జాతీయ ప్రత్యామ్నాయమని, అందువల్ల ఈ పార్టీ వేరేపార్టీలో విలీనం కావలసిన అవసరంలేదని ఆయన అన్నారు.

భారతీయ జనతాపార్టీ ఈ మధ్య ఆమోదించిన గాంధేయసమాజవాదం గురించి ప్రశ్నించగా, కేవలం ఆమోదించడంవల్ల ఒరిగేది ఏమీలేదని శ్రీ అరసువ్యాఖ్యానించారు. మహాత్మా గాంధి యొక్క కాంగ్రెస్ పార్టీ ఆమోదించిన గాంధేయ సమాజవాదాన్నే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎన్నో విధాలుగా కనీస్తూ వచ్చినదని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ, ఇంకా మలవరమైన పార్టీయేనని తాను భావిస్తున్నట్లు శ్రీ అరసు చెప్పారు.

ఏ. ఐ. సి. సి. [యు] సదస్సు ఫిబ్రవరి 27, 28 తేదీలలో జరుగుతుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పి. ఉన్నికృష్ణన్ చెప్పారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నిర్ణయాన్ని తీసుకుందని చెప్పారు.

కార్యవర్గం ఫిబ్రవరి 26న సమావేశమవుతుందని ఆయన తెలియజేశారు. పార్టీ సర్వసభ్యప్రతినిధి సభ మేలో జరుగుతుందన్నారు.

ఎం. జి. ఆర్. పై కరుణానిధి ఆరోపణ

మద్రాసు, జనవరి 10

ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యల వల్ల రాష్ట్రములో పరిపాలన స్తంభించిపోయిందని డి. ఎం. కె. అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధి ప్రధాని శ్రీమతి గాంధికి ఫిర్యాదు చేశారు.

మీనంబాకం విమానాశ్రయంలో ప్రధానిని కలుసుకున్నప్పుడు ఆయన ఈ సందర్భంగా ఒక వినతి పత్రాన్ని ఆమెకు సమర్పించారు.

ప్రభుత్వము చేయరాని పనులు చేసినందున, చేయవలసిన పనులు చేయనందున ప్రభుత్వ యంత్రాంగము గాడి తప్పిందని, ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం ప్రసిద్ధి కెక్కిందని, దుష్పరిపాలనకు పేరు తెచ్చుకున్నదని శ్రీ కరుణానిధి తమ వినతిపత్రంలో ఆరోపించారు.

కరుణానిధిపై దౌర్జన్యం: డి. యం. కె. ఆరోపణ

ప్రధాని శ్రీమతిగాంధికి స్వాగతంచెప్పేందుకు విమానాశ్రయానికి వెళ్ళిన డి. యం. కె. అధ్యక్షుడు శ్రీ కరుణానిధి పట్ల ఒక పోలీసు అధికారి అసభ్యంగా ప్రవర్తించినట్లు పార్టీ కోశాధికారి శ్రీ సాదిక్ పాషా ఆరోపించారు.

గవర్నర్ శ్రీ సాదిక్ అలీతోకలసివిమానంపైకి శ్రీ కరుణానిధి వెళ్తుండగా, పోలీస్ అధికారి ఒకరు ఆయనను చేయిపట్టుకులాగి ఆపాడని, శ్రీ సాదిక్‌పాషా ఆరోపించారు.

శ్రీ కరుణానిధి విమానాశ్రయానికివెళ్తుండగా సైదాపేటవద్ద అన్నా డి. యం. కె. కార్యకర్తలు ఆయన కారుపై జెండాకర్రలు విసిరినట్లు డి. యం. కె. పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు, కార్యదర్శుల ముగింపు సమావేశంలో సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి ప్రసంగిస్తున్న దృశ్యం.

మహిళలు, బాలల స్థితి మెరుగుదలకు కుటుంబ నియంత్రణే ఏకైకమార్గం: ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 10:

కుటుంబ నియంత్రణ కార్యక్రమలక్ష్యం మరియు జనాభాను పరిమితం చేయడంమాత్రమే కాదని మహిళలు, బాలల పరిస్థితి మెరుగుపరచడానికి ఇది ఏకైకమార్గమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అభిప్రాయపడుతున్నారు.

బ్రిటిష్ పార్లమెంటు సభ్యుల బృందం గత శుక్రవారం నాడు ఆమెను కలుసుకున్నప్పుడు కుటుంబ నియంత్రణ కార్యక్రమం పట్ల భారతదేశ దృక్పథాన్ని ఆమె వివరించారు.

ఈ బృందంలో అయిదుగురు బ్రిటిష్ యం. పి. లు వున్నారు. ఇద్దరు కన్సర్వేటివ్ పార్టీకి ఇద్దరు లేబర్ పార్టీకి చెందినవారు, ఒకరు ఇంటిపెండెంట్. భారతీయ కుటుంబ నియంత్రణ సంఘం ఏర్పాటుచేసిన సభలో భాగంగా వారు మనదేశంలో ప్రధాన నగరాలు సందర్శించారు.

జనాభా సమస్య విషయంలో భారతదేశం ప్రదర్శిస్తున్న సమన్వయ దృక్పథం తమకెంతో నచ్చిందని బ్రిటిష్ యం. పి.లు ప్రధానికి తెలిపారు.

భారతీయ మహిళలు, అందులోనూ తరుణులు వయస్సులు చిన్న స్త్రీజనకుటుంబాన్ని కోరుకుంటున్నారని, అభివృద్ధి చెందిన ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం ఎక్కువ విజయవంతమైందని ప్రధాని చెప్పారు. కుటుంబనియంత్రణకార్యక్రమం అమలుకుతమ ప్రభుత్వం కట్టుబడి వున్నదని శ్రీమతిగాంధి ఉద్ఘాటించారు.

యం.పి.ల బృందం ఆరోగ్యశాఖ సహాయ మంత్రి శ్రీ యస్. ఆర్. లస్కర్‌కు కూడా కలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబనియంత్రణ కార్యక్రమాలు విజయవంతం కావడానికి స్వచ్ఛంద సంస్థలు చేయుగరిగిందిఏంతోవున్నదనిలోక్‌సభ సభ్యులు అభిప్రాయపడ్డారు.

భారత దేశంలో రెండు కోట్లు 70 లక్షల మంది దంపతులు ఏదో ఒకరకం కుటుంబ నియంత్రణ పద్ధతిని అనుసరిస్తున్నట్లు శ్రీ లస్కర్ వారికి తెలిపారు. ఆరవప్రణాళిక కాలంలో కుటుంబ సంక్షేమానికి సంబంధించిన ప్రాతిపదిక సౌకర్యాలు పెద్ద ఎత్తున విస్తృతం చేయనున్నట్లుకూడా మంత్రి వివరించారు.

మేజిస్ట్రేట్ పైకి చెప్పు విసిరివేత

ఖమ్మం, జనవరి 10:

యావజ్జీవ కైదు అనుభవిస్తున్న డి. నాగేశ్వరరావు తమ కోరినట్లు కేసు వాయిదా వేయనందుకు కోపంతో సత్తుపల్లి మున్సిఫ్‌మేజిస్ట్రేట్‌పైకి చెప్పువిసిరి నోటికి వచ్చినట్లు దుర్భాషలాడినట్లు తెలిసింది.

నాగేశ్వరరావు చాలా కాలంగా ఒక హత్య కేసులో యావజ్జీవ కైదు అనుభవిస్తూ ఒకసారి జైలు నుండి పారిపోయి దొంగతనం చేస్తూ పట్టుబడ్డాడు. ప్రస్తుతం సత్తుపల్లి మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు హాజరవుతున్నాడు. ఈ మధ్య చేయి విరగడంతో తరచు కోర్టుకు రాలేక వెంటనే వాయిదా కోరాడు. మేజిస్ట్రేట్ నిరాకరించారు.

[హి. స.]

ప్రభుత్వ కాలనీలలోని గృహాలు ఉద్యోగులకు అమ్మాలని అభ్యర్థన

[ఆంధ్రపత్రికప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 10:

దుష్ప్రచారానికి లొంగకుండా, జంట నగరాల్లో ప్రభుత్వ కాలనీలలో నివసిస్తున్న ఉద్యోగులకు అద్దె కొనుగోలు పద్ధతిపై 2100 ఇండ్లను విక్రయించాలని, కాలనీ సంపూర్ణ సమాఖ్య, అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ పి. ఏ. కృపానందం శ్రీ మదన్ మోహన్ శనివారం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ ఇండ్లు ఉద్యోగులకు అద్దె కొనుగోలు పద్ధతిపై విక్రయించాలని 10 ఏండ్లుగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతోందని, ఆయా ముఖ్యమంత్రులు ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వచ్చారని, శ్రీ కృపానంద్, శ్రీ మదన్ మోహన్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

పి. ఐ. బి. ఇండ్లు అందులో వుండే వారికి విక్రయించగా, ఎర్రమంజిల్, మలక్‌పేట, పాటిగడ్డ, తదితర చిన్నకాలనీలలోని ఇళ్లు వారికి విక్రయించాలని శ్రీ కృపానంద పేర్కొన్నారు.

ఎర్రమంజిల్, మలక్‌పేట, తర్వాత పాటిగడ్డ ఉదయ్‌నగర్ లదె ఇళ్లు కేటాయింపబడిన వారు ఇప్పటికీ అద్దె వారి కిందే వున్నారని, వీరిలో 74 మంది పదవీ విరమణ చేశారని, మిగిలిన వారు 7, 8,— ఏళ్ళలోపు పదవీ విరమణ చేయనున్నారని శ్రీ కృపానందం తెలిపారు. సి.ఐ.బి. కాలనీలో ఇళ్లు విక్రయించిన పరిస్థితిలోపై కాలనీలో ఇళ్ళు కూడా అదే విధంగా అమ్మాలని ఆయన కోరారు.

ఈ ఇళ్లలో వున్నవారు ఆరు సూత్రాల పథకం ధర్మమా అని నగరం విడిచి వెళ్ల జాలరని, వారి పిల్లల భవిష్యత్తు, విద్య సమురాపార్జన కోసం ఇక్కడ వుండవలసిన వారేనని శ్రీ కృపానందం వివరించారు. ఈ ఇళ్ల మూలంగా ప్రభుత్వానికి ఏటా రూ. 15 లక్షలు నష్టం వస్తోందని కాపున వాటిని ఉద్యోగులకు అద్దె కొనుగోలు పద్ధతిపై కేటాయించాలని ఆయన అన్నారు.

ఇళ్ళను అమ్మకూడదని తెలంగాణా ఎన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. స్వామినాథం చేసిన ప్రకటనను శ్రీ కృపానందం శ్రీ మదన్ మోహన్ ప్రస్తావించి శ్రీ స్వామినాథంకు 1974లో ఇటువంటి ఇళ్ళు లభించిందని, అంతకుముందు ఆయన కూడా ఈ వాదనను సమర్థించిన వారేనని వివరించారు. తెలంగాణా ఉద్యోగుల సంఘం సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్ బి మూర్తి, ప్రభృతులు తమవాదాన్ని సమర్థిస్తున్నారని శ్రీ కృపానందం, శ్రీ మదన్‌మోహన్ వివరించారు.

ఒక వ్యక్తికి ఒకే పరిశ్రమకు లైసెన్సు: నాదెళ్ల

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 10

పరిశ్రమల స్థాపనకు ఒక్కరికి ఒక లైసెన్సు మాత్రమే ఇవ్వాలని రాష్ట్ర లఘుపరిశ్రమల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు సూచించారు. రాష్ట్ర పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య ఏర్పాటు చేసిన "చిన్న తరహా పరిశ్రమలు" వర్క్‌షాపుకు బుధవారం ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విధంగా అన్నారు.

ఒకే వ్యక్తికి అనేక పరిశ్రమల లైసెన్సులు ఇవ్వడంవల్ల, వారు లైసెన్సుల మేరకు పరిశ్రమలు స్థాపించడంలేదని ఆయన అన్నారు. ఫలితంగా పారిశ్రామికకాభివృద్ధి అనుకున్న మేరకు జరగడం లేదన్నారు. దేశంలో ఏడెనిమిది మంది లైసెన్సులపై గుత్తాధికారం పంపాదించుకున్నారు. ఈ పద్ధతికి స్వస్తి చెబితేనే గ్రామాలలో పారిశ్రామిక వికాసం సాధ్యమని మంత్రి అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో లఘుపరిశ్రమలు స్థాపించదలుచుకున్న వారికి ఉదారంగా బ్యాంకు రుణాలు లభించాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో రు. 210 కోట్ల పెట్టుబడితో పనిచేస్తున్న 24 వేల పరిశ్రమలలో మూడు లక్షల మందికి ఉపాధి లభించిందని ఆయన చెప్పారు, అయితే లఘుపరిశ్రమలలో అనుకున్నంత మేరకు ఉపాధి అవకాశాలు పెరగలేదన్నారు. రాష్ట్రంలో గడ్డితో 500 పరిశ్రమలు, ఆముదం నూనెలో 21 పరిశ్రమలు నెలకొల్పవచ్చని చెప్పారు.

దేశంలోని పారిశ్రామిక ఉత్పత్తిలో 40 శాతం లఘుపరిశ్రమల నుంచే వస్తుంది. లఘుపరిశ్రమలలో 1982—83లో ఉత్పత్తి రు. 19 వేల కోట్ల చేరవచ్చునని, 87 లక్షల మందికి ఉద్యోగాలు లభించవచ్చని ఆయన తెలియజేశారు.

ప్రస్తుత పద్ధతిలో కాకుండా, అనుబంధ పరిశ్రమలు, మాతృపరిశ్రమల నడుమ సంబంధాలు పటిష్టంగాను, సుస్థిరంగాను వుండేట్లు చూడాలని, ఏదో ఒక పాకులో మాతృపరిశ్రమలు అనుబంధ పరిశ్రమలకు పని కల్పించేట్లు చూడరాదని మంత్రి కోరారు.

రాష్ట్ర వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ స్వామిభాధరెడ్డి స్వాగతం చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ బి. ప్రభాకర్‌రెడ్డి, లఘుపరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కాశీ పాండ్యన్, సమాఖ్య ఎమ్‌పరిశ్రమల అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. కృష్ణమూర్తి కూడా ప్రసంగించారు. సమాఖ్య కార్యదర్శి శ్రీ వెంకటరావు కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టు అరెస్ట్

శ్రీనగర్, జనవరి 10:

'విదాళలపైన అవత్యపు' వార్తను ప్రచురించినందుకు పోలీసులు స్థానిక జర్నలిస్టు బషీర్‌బిన్ కాశీని అరెస్ట్ చేశారు.

శ్రీ బషీర్—నజాక్ బుండ్ అనే దినపత్రికకు సంపాదకుడు. ఈ మధ్య లద్దాక్‌లో జరిగిన పోలీసు కాల్పుల గురించి పంచలపాత్మకమైన వార్తను ప్రచురించాడన్నది ఈయనపై అభియోగం.

గయ, జనవరి 10:

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి జనవరి 21వ తేదీన ప్రసిద్ధి చెందిన గయలోని విష్ణుపాద దేవాలయంలో తమ పితృదేవతలకు పిండప్రదానం చేస్తారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:—జగమొండి—సంధ్య70, అలంకార్, శ్రీరమణ, శామ్, శోభన, రామ్ కమల్. ఆకలి రాజ్యం—శాంతి, శ్రీదేవి, సత్యం70. హీరో మువ్వుట్లు—బసంత్, ప్రశాంత్,మూగ.బంగారుబాబ—ప్రభాత్35, పారడైజ్. వండంటి జీవితం—తారకరామ, అంజలి. మూగకు మాటొస్తే—వెంకటేశ, అజంతా. సర్దార్ పాపారాయుడు—సంగం, రాజేశ్వర్. భక్త కిరియాళ—బాలాజి. గోపాలరావుగారి అమ్మాయి—మదర్స్ 35, శుభోదయం— మదర్స్70. నాగమల్లి—సుభాష్. మానవుడు— ఎవానీయుడు—సాగర్, నవ్వు—అమర్. మిడి మొగ్గలు— విజయ లక్ష్మి. మొగుడు కావాలి— శారద. జీవితి— చిత్రాణి. సీతారాములు జగత్. సంధ్య—సెలెక్ట్.

హిందీ:— జ్వాలాముఖి— వెంకట రమణ, మిస్టిపాతెస్, మధ, నటరాజ, మిమల్. షాన్ సంతోష్, ఆనంద్, సూరజ. నీంద్ హమారి ఖ్వాబ్ తుమారి— ఆశోక్. ముగల్ ఏ ఆజం— జమ్మద్. ఇన్‌సాఫ్ కితరాజ— రామకృష్ణ 35, అల్కా, మంజు, స్కైలైన్. ఖాబ్ సూరత్ — మినర్వా. మిస్టర్ నట్వర్‌లాల్— డ్రీంలాండ్ సొస్తానా— ప్రభాత్70, రామ్ బలరామ్— ఫ్రాఫిట్70. జాతాయి— నవ్‌రంగ్, మాంగ్ బరోసే జనా— కిషోర్. ఆప్‌తో ఇసే నతే— దిల్‌షాద్. నిషానా— విక్రాంతి. మేరాగావ్ మేరా దేశ్— అంబా. ఆషా— అత, నర్తకి. సర్పాని— సత్య. హంగామా— రాయల్. ఉస్సీన్ బిన్— ప్రకాశ్. ఆదాత్—మనోహర్. అమర్ అశా దోవార్—జియా.

మలయాళ— నైట్ సెక్స్— లైట్‌హౌస్. ఇంగ్లీషు—ఎవ్ అండ్ మూవర్ ఎవ్— నవ్వు35, ది స్పై హూ లవ్‌డ్ మి—టివోలి. ది మాన్ ఫ్రం హాంగ్‌కాంగ్— అమరావతి. జెడ్ నెంజియస్— రామకృష్ణ70. క్రియేచర్స్ ది వరల్డ్ ఫర్ గాల్—షమీన్35. ది లెజెండ్ ఆఫ్ బిగ్గర్ చార్లీ—ప్లాజా. ఇన్ వేషన్ ఎర్త్—లిబర్టీ. ది మెడియోర్—శ్రీనివాస. ది అదర్‌సైడ్ ఆఫ్ మిడ్ నైట్— నంగీత్. కొప్పానె FX18 (స్టెక్స్) ఎగైన్— స్ట్రెర్సింగ్.

ఉదయం సినిమాలు

తెలుగు—ఆకలి రాజ్యం—సత్యరాజ. శంకరాభరణం—మదర్స్35. శ్రీదేవి ముచ్చట్లు— విక్రాంతి. వాగుమల్లి—అంజలి. అక్కా నాకెల్లలు—మభాష్. మా భూమి—మనోహర్. ఓ బాబ మేశ్ వంగం. ఆడది గడప దాటితే—ముదర్స్70. పసి డి

శనివారం రేసుల ఫలితాలు

హైదరాబాదు, జనవరి 10:

నేడిక్కడ జరిగిన రేసుల ఫలితాలు:—

1వ రేసు: 1. హ్యాయిస్ట్ ఫిఫ్లాగ్ (మెర్సర్)
2. కాలిస్ డిమాండ్ (సుకుమార్)
3. ఎలిగెంట్‌రాక్ (మెకోన్)

విన్ : రు. 11, ప్లేస్‌లు : రు. 7, రు. 27, ఫో : రు. 182, క్వి : రు. 211

2వ రేసు: 1. డికవుంటర్ (కరన్‌సింగ్)
2. అమేజింగ్ గేస్ (మెర్సర్)
3. డక్కన్ క్వీన్ (మెకోన్)

విన్ : రు. 14, ప్లేస్‌లు :రు.5, రు. 5, ఫో : రు. 21, క్వి : రు. 7

3వ రేసు: 1. బీనియస్ (మెకోన్)
2. ప్రిన్స్‌టిగాల్స్(మెర్సర్)
3. ఆర్ కోవర్ (బ్రానిక్)

విన్: రు. 9, ప్లేస్‌లు : రు. 5, రు. 6. ఫో రు. 18, కి : రు. 8

4వ రేసు: 1. గోల్డ్‌క్రాస్ [షేక్]
2. రెడ్‌ప్రిన్స్ [అస్లంఖాన్]
3. జెమ్‌కట్టర్ (మునావర్)

విన్ : రు. 8, ప్లేస్‌లు:రు. 7, రు. 16, ఫో : రు. 32, క్వి : రు. 20

5వ రేసు: 1. రుబీనెల్లా (మెర్సర్)
2. శత్రుఘ్న (లోవే)
3. లక్కీరాయల్ (కరన్)

విన్ : రు. 12, ప్లేస్‌లు : రు. 5, రు. 5, ఫో : రు. 26, క్వి : రు. 9.

6వ రేసు: 1. సీ జిప్సీ (మునావర్)
2. గోల్డెన్ స్ట్రీక్ (సుకుమార్)
3. చాటా (ప్రేమ్)

విన్ : రు. 18, ప్లేస్‌లు : రు. 6, రు. 9, రు. 10, ఫో : రు. 176, క్వి : రు. 90.

7వ రేసు: 1. డాషింగ్‌బోయ్ (రష్మాన్)
2. సన్‌వ్యాలీ (కరన్)
3. డన్‌రైట్ (మెకోన్)

విన్ : రు. 16, ప్లేస్‌లు :రు. 8, రు. 6, రు. 6, ఫో : రు. 33, క్వి : రు. 19

జాక్‌పాట్: రు. 1302(టికెట్లు 55)
కన్సొలేషన్: రు. 45(టికెట్లు (679)
త్రిబుల్: రు. 457 (టికెట్లు 48)
మొదటితనాలా: రు. 51(టికెట్లు 261)
రెండవతనాలా:రు. 1848 (టికెట్లు 7)
మూడవతనాలా: రు. 107(టికెట్లు 109)

కత్తిపోట్లకు గురైన సి.పి.ఐ. కార్యకర్త మృతి

వరంగల్, జనవరి 10:

గురువారం ఉదయం కత్తిపోట్లకు గురైన సి. పి. ఐ. కార్యకర్త శ్రీ పి. మల్లారెడ్డి శుక్రవారం ఉదయం ఇక్కడి మహాత్మాగాంధి స్మారక ఆస్పత్రిలో చనిపోయారు. పోస్ట్ మార్టం పరీక్ష అనంతరం శవాన్ని అదే రాత్రి బంధువులకు అప్పగించారు. శనివారం ఎల్లాపూర్ గ్రామంలో శవాన్ని దహనం చేశారు.

కాంగ్రెస్ [ఐ] కార్యకర్తలు చేసిన దాడిలో శ్రీ మల్లారెడ్డి కత్తిపోట్లకు గురయారు.

లారీ బోల్తా : ఆముదం కాలువ పాలు

ఖమ్మం, జనవరి 10:

ఇక్కడకు 15 కిలోమీటరదూరంలో తనికెళ్ళ గ్రామం సమీపంలో నిన్న మధ్యాహ్న ఒక చిన్న వంతెన వద్ద ఆముదంతో నిండిన లారీ టాంకర్ బోల్తా పడడంతో ఆముదం రోడ్డు, కాలువల పాలైంది. దీనితో బదు గంటలసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

ఉగ్గర గ్రామాలోని ప్రజలు కుండలు, బక్కెట్లు, వంటపాత్రలు, సీసాలు తెచ్చుకొని కాలువలో పడిన ఆముదాన్ని నింపుకొని పోతున్నారు.

[హి.స.]

హత్య

ఆదోని, జనవరి 10:

పత్తికొండకు చెందిన లచ్చన్నను లారీ [68]ను గత ఆదివారం రాత్రి పీలం చెత్తుండగా అయుధాలతో దాడి జరిగి హత్య చేసినట్లు స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ హెచ్. ఏ. కే. ఖలాసీ తెలిపారు.

పాతకక్షలే హత్యకు కారణమని అనుమానిస్తున్నారు. అనుమానాస్పదులైన వ్యక్తులు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు.

సభలు-సమావేశాలు

ఉదయం 11 గంటలకు ఫతేనెట్టాదన్ ప్రెస్‌క్లబ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి హాలులో రాష్ట్ర షాపు ఎంప్లాయీస్ సమాఖ్య ఆధ్వర్యంలో ఎ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణను సన్మానం. కార్మిక శాఖ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షులు.

సాయంకాలం 6.30కి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ హాలులో విజయనగరకాలి "బాలభారతి" 16వ వార్షికోత్సవం. సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అధ్యక్షులు. ముఖ్య అతిథి శ్రీమతి మాదిరెడ్డి సులోచన.

ఉదయం 10 గంటలకు రవీంద్ర భారతిలో హైదరాబాదు యూనివర్సిటీ అధ్యాపకేతర సిబ్బంది తృతీయ వార్షికోత్సవ దినం. డా. ఎ. ఆర్. రెడ్డి అధ్యక్షులు. వైస్ ఛాన్సలర్ శ్రీ బి. ఎస్. రామకృష్ణ ముఖ్య అతిథి.

ఉదయం 8 గంటలకు కిశోర్ థియేటరులో శ్రీ పుల్లయ్య, శ్రీమతి లాలకుమారి పేర్లోత్సవం. వేంకటేశ్వర మహాత్మ్యం చలనచిత్రంలో సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రారంభం.

సర్దుకుంట హిందీ లర్నర్స్ కళాశాలలో ఉదయం 9 గంటలకు శ్రీమతి కేంద్రం లక్ష్మీస్వరూపం శ్రీరమణ మహర్షి పూజ, జీవిత చరిత్ర బోధనలు, ప్రసంగాలు

క్రొవ్వుప్రాంతాల్లో శిస్తువసూలు మంత్రుల మందలింపు

దేవకొండ, జనవరి 10:

దేవకొండ, కామారెడ్డి తాలూకాలసరుకు ప్రాంతాలలో ప్రకటించినప్పటికి రెవిన్యూ అధికారులు రెవిన్యూ శిస్తులు సమాలు చేయడంపట్ల దేవకొండ తాలూకా సర్పంచులు మంత్రులు పాల్గొన్న సభలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

దేవకొండ సమితి సంఘటనసంఘం ఏర్పాటు చేసిన మంత్రుల సన్మానసభలో సర్పంచులు ఈ విధంగా ప్రవర్తించడంలో మంత్రులు సమావేశాన్ని మధ్యలో ఆపి వెళ్ళిపోయారు.

సర్పంచులు నిరసన వ్యక్తం చేయగానే సమావేశ భవనంలో ఉద్రిక్త వాతావరణం లయుముకుంది. ఎర్రబెల్లి మంత్రి శ్రీ జగన్నాథరావు, రోడ్లు భవనాల శాఖ నవోదయమంత్రి శ్రీ బాలాగౌడ్ సమక్షంలో సర్పంచులు రెవిన్యూ అధికారులపై విరుచుకుపడ్డారు. తమ తరఫున [illegible] రోడ్డుమీద సచ్చిపోతుంటే రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజాధనాలు వచ్చినందుకు కట్టలు చూసి రెవిన్యూ రు. 3,500 నగదులో మీ ప్రయాణాలు సమాధానం చెబుతున్నారు.

పోలీసులు వెంటనే [illegible] వెళ్ళి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. పోలీసు [illegible] ప్రజలు [illegible] ఉండగా ఓట్లు ఎలా కట్టగలమని వారు ప్రశ్నించారు. సర్పంచుల విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీ బాలాగౌడ్ లక్ష్మణం తహశీల్దారును పిలిచి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేస్తున్నారంటూ మందలించారు. వెంటనే శిస్తు వసూళ్ళను ఆపవలసిందిగా సర్కిల్ సబ్‌కలెక్టరును ఆదేశించవలసిందిగామంత్రి కోరారు.

శిస్తులు వసూలు అపాలన్న ఆదేశాలు తమకు అందలేదని తహశీల్దారు మంత్రులకు తెలిపారు. [హి.స.]

కాకినాడలో కుంభవృష్టి

కాకినాడ, జనవరి 10

నిన్న తెల్లవారు జామున కాకినాడలోని కుట్టుప్రక్కల కుంభవృష్టి కురిసింది. నిన్న ఉదయం 8—30 గంటలదాకా 11.5 మి. మీ. వర్షం కురిసింది.

సాంఘిక సంక్షేమ హాస్టళ్ల దుస్థితి

హైదరాబాదు, జనవరి 10:

రాష్ట్రంలో నేడు 2249 ఉన్నత పాఠశాల వసతిగృహాలు ఉన్నాయి. వీటిలో ఉదాపు లక్షా 75 వేల మంది హరిజన, గిరిజన,వెనుకబడిన తరగతుల విద్యార్థులు నివసిస్తున్నారు. వీరిపై సంవత్సరానికి 19 కోట్లరూపాయలు వెచ్చిస్తున్నారు.

ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఈ విషయంలో అగ్రస్థానం వహించిన మాట ఎంత వాస్తవమో హాస్టళ్ళు, విద్యార్థుల దుస్థితి వర్ణనాతీతమని, రాష్ట్ర వెనుకబడినతరగతుల విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య ఇక్కడ విచారం వ్యక్తం చేశారు.

బంధిత వర్గాల లభివృద్ధికై ప్రభుత్వం అనేక పథకాలు నిర్వహించి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నప్పటికీ, ఉద్దేశించిన ప్రయోజనాలు ఎంతవరకు సఫలీకృతమవుతున్నాయన్న ప్రశ్న నేటి దుస్థితి ఎలా గురవుతున్నదో తెలుసుకోవాలంటే దీనికి చక్కటి తార్కాణం సాంఘిక సంక్షేమ హాస్టళ్ళని శ్రీ కృష్ణయ్య తెలిపారు.

విద్యార్థులలో క్రమశిక్షణ, నైతికప్రవర్తన కలిగి కుల మత బేధాల వాతావరణంతొలగించాలన్న సదుద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ విద్యార్థులలో అటువంటి భావనలే అడుగంటుతున్నాయన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పాఠశాల లేని సమయంలోకి విద్యార్థులను చదువులో పురోగతిసాధించిన వారిని వార్డెన్ అనుమతి లేకుండా బయటకు పంపకూడదని ఆయన అన్నారు.

ఆర్థిక పరిస్థితుల బాధకు తాళలేక హాస్టళ్ళలో చేరిన విద్యార్థులు చదువడం లేదన్న విషయమైన అప్పు పట్టడానికి వీళ్లేదని, వారిని చదివించవలసిన బాధ్యత వార్డన్లదని, వారి బాధ్యత విస్మరించడం వల్ల విద్యార్థుల జీవితం 10 శాతం ఉత్తీర్ణులవడం మాత్రమే సాధిస్తున్నారని ఆయన వాపోయారు.

ఒక హాస్టల్ వసతి సౌకర్యాలమాటకొస్తే, సరిపడాలు దుర్గంధ భూయిష్టంగాను, నివాసయోగ్యం కానివిగాను ఉంటాయి. పట్టించుకునే నాథుడుండడు. మరుగుదొడ్లు, స్నానాగదులు వంటివి వసతిగృహాలలో ఎంతమంది విద్యార్థులున్నా ఒకటే ఉంటాయి అపరిశుభ్రంగా ఉంటాయి హాస్టల్ గదులలో కూడా విద్యార్థులు క్రిక్కిరిసి ఉంటారు దీనివల్ల చదువు, ఆరోగ్యం దెబ్బతింటున్నాయి.

వసతిగృహం ఆవరణలోకి అడుగుపెట్టి వార్డెన్లున్నారంటే ఆ బ్రర్యపోతాయిన ఎగిలేదని ఆయన అన్నారు.

హాస్టల్‌కు తెచ్చే వస్తువులను వ్యాపారుల నుండి అరువుపద్ధతిమీద కొనుగోలు చేస్తారు. అటను చూసుకొని వ్యాపారులు రెట్టింపు వార్షికం వేస్తారు. దీనికి తోడు వార్డన్ ఇంటికి కావాల్సిన సమస్త వస్తువులు కూడా హాస్టల్ ఖాతానుండే వెళ్తాయని శ్రీ కృష్ణయ్య చెప్పారు. ఇక

గంటల పంచాంగం

1981 వ సం. జనవరి 11 ఆదివారం శ్రీ రవుద్ర నామ సంవత్సర. పుష్య శుద్ధ పంచమి ప. 8—24, ఏప్యా తె 6—39, పూ. భా. సా. 6—56, వర్జ్యం తె. 4—04 ల 5—35 కు.

1981 వ సం. జనవరి 12 సోమవారం శుద్ధ షష్ఠి తె. 4—42, ఉ.భా. సా. 5—45, వర్జ్యం తె. 5—05 ల 6—36 కు.

శవలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1939 _ 1972)

ఆంధ్రపత్రిక

ఎరులేయవి యెవరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
రులకు నవి పేయుకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము

శ్రీ రవుద్ర నామ సం. పుష్య శుద్ధ పంచమి
ఆదివారం

ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గ సమస్య

ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గాన్ని గురించి ఎన్నోరకాల ఊహాకల్పనలు జరుగుతున్నాయి. కాంగ్రెసు (ఇందిర) పార్టీకి శ్రీమతి గాంధీ నాయకత్వం ఒకటే ఆధారం అనవచ్చు. ఆమె ఇష్టాయిష్టాలని పట్టి ఆ రాజకీయ పక్షంలో ఎటువంటి మార్పులయినా రావచ్చు. రాజకీయ వ్యాఖ్యాతలు కొందరు మంత్రివర్గం మరీ పెద్దదిగా ఉందికనుక దాని పరిమాణాన్ని తగ్గించాలని శ్రీమతి గాంధీ అనుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు. ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ఢిల్లీ వెళ్ళి వచ్చిన తరువాత అధిష్ఠాన వర్గంవారు తగ్గించమంటే మంత్రివర్గాన్ని తాము తగ్గించ గలమని అన్నారు. ఈ సందర్భంలో తెలుగువారి రాజకీయాలని కొంత జ్ఞాపకం తెచ్చుకొనక తప్పదు. అవినీతి ఆరోపణలు, అవిశ్వాస తీర్మానాలు, తిరుగుబాటులు ఆంధ్రప్రాంతపు వారి రాజకీయాలలో ఇంచుమించు సాధారణంఅయిపోయాయి. అవిశ్వాస తీర్మానాలు పనికిరాకపోతే ఉద్యమాలు చెలరేగుతూఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ విభేదాలు తీవ్రస్థాయిని అందుకున్నమాట నిజం. అస్సామ్‌లో స్థానికుల సిద్ధాంతానికి సంబంధించిన ఉద్యమం కొనసాగుతూ ఉంటే కొందరు రాజకీయ వాదులు ఎన్నో ఖండనలు చేస్తున్నారు కాని ఆంధ్రప్రదేశ్‌లో (ఇంకా కొన్నిచోట్లు కూడా) ఇటువంటి సిద్ధాంతానికి మంచి గుర్తింపు ఉన్న సంగతిని మర్చిపోతున్నారనిపిస్తుంది. ఉద్యోగాలు, చదువులు, రాజకీయాలు, చివరికి సమ్మెలలో సయితం ఈ రాష్ట్రంలోని ప్రాంతాల విభేదాలు తలఎత్తుతూ ఉంటాయి. ప్రాంతాలకీ, జిల్లాలకీ మంత్రివర్గాలలో ప్రాతినిధ్యాలు ఉండాలన్న వాదాలు వినపడుతూ ఉంటాయి. శ్రీమతి గాంధీ వ్యక్తిగత నాయకత్వం రాష్ట్రంలోని అన్ని విభేదాలకీ అతీతమయినదంటే సత్యదూరం కాదు. దేశంలో ఇంకెక్కడా ఆమెకి ఇంత పలుకుబడి లేకపోవచ్చు. ఆమె ఆంధ్రప్రదేశ్‌నుంచి ఎన్నిక అయ్యారు కూడా. శ్రీమతి గాంధీ తలచుకుంటే ఈ రాష్ట్రంలో కాంగ్రెసు (ఇందిర) పార్టీలో తలఎత్తిన సమస్యలని తేలికగా పరిష్కరించగలరు. ఒకప్పుడు కీ॥ శే॥ కామరాజ నాడారు తమిళనాడుని పదిమంది కూడా లేని మంత్రివర్గంతో ఏ ఇబ్బందీ లేకుండా పాలించ గలిగారు. అయితే, పెద్ద మంత్రివర్గాలు తప్పనని ఎవరూ నిరూపించలేరు. కార్మికులు కాని, ఇతర ఉద్యోగులు కాని, రైతులు కాని తమ ప్రయోజనాలని పెందేవత్తిడులని తీసుకు వచ్చినప్పుడు ప్రజాప్రతినిధులుగా పిలవబడే వారు తమకి తాము మంచి చేసుకొనాలని కోరటంలో ఆశ్చర్యం లేదు. శ్రీమతి గాంధీ పట్టుపట్టి మంత్రివర్గాన్ని తగ్గించటానికి ముందుగానే కొందరు తమ రాజీనామాలు ఇచ్చినా ఇవ్వవచ్చు. ఎవరు వెళ్లాలి, ఎవరుఉండాలన్న ప్రశ్నకి సమాధానం మాత్రం శ్రీమతి గాంధీ ఒక్కరే చెప్పగలరు. ఒకవేళ మంత్రుల సంఖ్య తగ్గితే వచ్చే వర్యవసానాలు ఏమిటో ఇప్పుడు చెప్పడంకష్టం.

అధ్యాపకులకు కుర్చీలు లేవు; పిల్లలకు బెంచీలు లేవు

గోదావరి ఖని, జనవరి 10:

గోదావరి ఖని జూనియర్ కళాశాలలో తరగతి గదులు కొరతకుతోడు ఉన్న తరగతులలో కూడా విద్యార్థులకు తగినన్ని బెంచీలు లేకపోవడమే కాక ఉపాధ్యాయులకు కూడా కుర్చీలు లేవు స్థితిలో ఉందని కరీంనగరు జిల్లా కాంగ్రెస్ [ఐ] సంయుక్త కార్యదర్శి యువ కాంగ్రెస్ [ఐ] నాయకులు పేర్కొన్నారు.

కళాశాలకు కాంపౌండ్ కూడా లేదనీ, పూరి చివరగా ఉన్నందున్న విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారనీ, కళాశాలలో మరుగుదొడ్డినంటి కనీస సౌకర్యాలు కూడాలేవని వారు తెలిపారు.

ఇంతవరకు కామర్సు లెక్చరర్లు లేక విద్యార్థుల బాధ వర్ణనాతీతమనీ, పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. నాగయ్య, యువ కాంగ్రెస్ [ఐ] నాయకులు శ్రీ ఆర్. రాజారాం, జి. కుమార స్వామి ఒక సంయుక్త ప్రకటనలో వివరించారు.

సింగరేణి బొగ్గుగని కార్మికులు విరాళాలు వచ్చు ఇక్కడ ఈ జూనియర్ కళాశాల స్థాపించుకున్నారనీ, ప్రభుత్వం లేదా సింగరేణి బొగ్గుగనుల యాజమాన్యం తగిన శ్రద్ధ వహించి వారి సమస్యలు తీర్చాలనీ, హరిజన బాలురకు ఒక వసతి గృహం నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యుడు (మంత్రి) కార్మిక నాయకుడు శ్రీ జి.ఈశ్వర్ కూడ ఈ విషయంలో కృషి చేయాలని వారు కోరారు. [హి. స.]

సగరెట్ల, బీడీల సంఘ కార్యవర్గం

హైదరాబాదు, జనవరి 10:

సికింద్రాబాద్‌లోని జీడికల్‌లో సిగరెట్‌లు అగ్గిపెట్టెల బీడీల సంఘము కార్యవర్గపు ఎన్నికలు ఇటీవల జరిగాయి. కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీయులు ఎం. బీరప్ప : అధ్యక్షుడు, శ్రీ టి.మదన్‌లాల్, శ్రీమతి. పద్మమూర్తి, శ్రీ వి. మురళీధరాచార్యులు, శ్రీ పుష్పాలపానుమంతరావు, ప్రధానకార్యదర్శి, శ్రీ పి.రాదాదేవి, శ్రీ ఎల్. పద్మనారాయణ, శ్రీ టి. పాండయ్య : సహాయ కార్యదర్శులు, శ్రీ డి. జగదీశ్వర్ : కోశాధికారి, శ్రీ పి. సాయిబాబా : సహాయ కోశాధికారి, శ్రీ వై. నరసింహారావు : లడిటర్, శ్రీయులు బి. వెంకయ్య, జయంత్‌రాజ్, టి. మోహన్‌దాస్, సి.నాగేశ్వర్, టి. సత్యనారాయణ సభ్యులు.

మీ ఊరి సమస్య

(ఈక్రింది "మా వూరి సమస్య" పంపిన వారందరికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రిక సంపుతాము. సౌకర్యాన్ని బట్టి నిబయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టుకార్డుపై మాత్రమే వ్రాసి పంపగలరు.)

ముదిరె

జనాభా 5000. ఆసుపత్రికి పాలు భాగా సరుపాయంలేదు.

కె. సద్మలత, 111, పనికి, ఆదవాని జిల్లా, (కర్నూలు).

మూచనపల్లి

మా గ్రామానికి రోడ్ సౌకర్యంలేదు. తపాలా ఆఫీసుకూడా లేదు.

పి. వెంకటేశ్వరులు, మాచుపల్లి, కె. ఆదాలి బ్రాంచి ఆఫీసు, బిమ్మిడిపాలెం పంచాయితీ, పుటూరాపాడు తాలూకా, (తరువు జిల్లా).

గుమ్మడిదుర్రు

మా వూరికి పంచాయితీవారు పంపిన పత్రికలు చెప్పేటంటంలేదు.

ఎం. శ్రీనివాసరావు, గుమ్మిడిదుర్రు, పశ్చిమ గోదావరి జిల్లా, (కృష్ణా).

చేనేతసహకారోద్యమం-చేనేతపారిశ్రామికులజీవనస్థాయి

చేనేత సహకారోద్యమం వలన చేనేత పారిశ్రామికులజీవన స్థితిగతులు మెరుగు పడతాయని ఆశించాము. చేనేత సహకారోద్యమమును బలపరచడానికి ప్రభుత్వం వివిధ రూపాలలో సహాయపడుతున్నది. దేశంలో గల చేనేత పారిశ్రామికులలో 60 శాతాన్ని సహకార సంఘాలలో చేర్చాలన్న లక్ష్యసాధనకు కృషి జరుగుచున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గల 5 లక్షల చేనుగ్గాలలో 3 లక్షలకు పైగా చేనేత సహకార సంఘాలలోనే ఉన్నాయి. కాని వాటిలో 3వ వంతు కూడా ఆ సంఘాలలో పనిని పొందలేకపోతున్నాయి. అనగా 4 లక్షల చేనుగ్గాలు స్వతంత్రంగాను, లేదా చేనేత వస్త్రోత్పత్తిదారుల వద్ద పనిచేస్తున్నాయి. సహకార సంఘాలలో పనిచేస్తున్న మిగిలిన లక్ష కుటుంబాలుకూడా సుఖజీవనం చేస్తున్నారనడానికి నిదర్శనాలు కనిపించడంలేదు.

చేనేత సహకార సంఘాలు సంతృప్తికరంగా పనిచేయాలనీ అంటే స్వార్థానికి పాటుపడకుండాగా తోటి చేనేత పారిశ్రామికుల ప్రయోజనం కొరకు, దీక్షతోను, దక్షతతోను కృషి చేయుగల కార్యకర్తల్ని కావాలి. కాని అట్టి కార్యకర్తలు అరుదుగా కనిపిస్తున్నారు. వంచి కార్యకర్తలున్నప్పటికీ కూడా సంఘం కనసరవడంవలన పదవిస్థానాలు అవుపరిచడ్డన ఆ సంఘాలుకూడా సంతృప్తికరంగా పనిచేయడం లేదు.

చేనేత పరిశ్రమ లాభసాటిగా సాగటానికి పలయు మూలు, రంగులు, రసాయనాలు, తదితర వస్తువులు సరసమయిన ధరలకు అందాలి. మగ్గం సంవత్సరం పొడవునా పని కలిగివుండడానికి పెట్టుబడి సమకూరాలి. చివరకు తయారయిన బట్టల విడుదలకు, విల్లు, సవర్ మగ్గాల పోటీని తొలగించాలి. ఈ అవసరాలను ప్రభుత్వం గుర్తించిందే తప్ప తీర్చడం జరగలేదు.

ప్రభుత్వం కాగితపు కంట్రోలు అర్డరును ప్రవేశపెట్టింది. టన్ను కాగితం ధర రు. 3750లుగా నిర్ణయించి చిరిది. కాని ప్రభుత్వశాఖలకు ప్రతి కాగితపుముక్కల్ని ఉత్పత్తి చేసిన కాగితపు మిల్లులు 3వ వరుసలో టన్ను ఒకటికి రు. 2750 లకు సరఫరా చేయాలని చెప్పింది. చేనేత పరిశ్రమకుసరఫరాచేసే నూలును తక్కువధరకు ప్రభుత్వయోజనా వ్యవస్థను, సహకార రంగమును ప్రయివేటు రంగమునుగల జువులు మిల్లుల నుండి స్వాధీనం చేసుకోవచ్చును. అదే పద్ధతిని రంగులు, రసాయనముల సరఫరాకు అవలంబించవచ్చును. కాని అదేదీ కూడా జరగడంలేదు. పరిశ్రమకు పెట్టుబడిని సమకూర్చుటకు వివిధ సంస్థలను నెలకొల్పడమే కాక పలు రాష్ట్రాలలను సమకూర్చుచున్నట్లు, సహకార రంగంలోను సహకార రంగానికి నెలవుల ఉన్న చేనుగ్గాలకు పెట్టుబడిని సమకూర్చుటకు అవలంబించలేదు.

చిన్నతరహా యంత్ర పరిశ్రమలను భారీ యంత్ర పరిశ్రమల పోటి నుండి సంరక్షించుటకు, వివిధ ఉత్పత్తులను కేటాయించి, వందల కోట్ల వేరకు ఆ ఉత్పత్తులను కొంటున్నట్లు చేనేత పరిశ్రమకట్టి సౌకర్యాలు కల్పించబడలేదు.

అయినా ప్రతకాలిగదా, ఆదాయంతో నిమిత్తం లేకుండగానే చేనేత పారిశ్రామికుల పనిపాటలు సాగిస్తున్నారు. ఇదే విషయాన్ని 1941కి ఆదాయ పి. జె. థామస్ ఆధ్యక్షతన ఏర్పడిన ఫ్యాక్టు ఫైండింగ్ కమిటి స్పష్టంగా చెప్పింది. కోట్ల సంఖ్యలో ఉన్న చేనేత పారిశ్రామికులలో వందల సంఖ్యలో వేరు వృత్తుల ఆశ్రయించినా, అందరికి వేరు వృత్తులు అవరడం అసాధ్యం. కాబట్టి ఒకప్పుడు రూపాయి వచ్చే పనిని, చివరకు పావలా కైనా చేయటానికి చేనేత పారిశ్రామికులు సంసిద్ధపడ్డచున్నారని ఫ్యాక్టు ఫైండింగ్ కమిటి తన నివేదికలో చెప్పింది. అప్పటికి ఇప్పటికి చేనేత పారిశ్రామికుల పరిస్థితులలో మార్పులేదు.

(ఇంకా వుంది)

— ప్రగడ కోటయ్య

అలజడి పథంలో రైతాంగం

ఇటీవలి కాలంలో రైతులు కర్ణాటకలోను, గుజరాత్‌లోను, మహారాష్ట్రలోను, ఆందోళనలను ప్రారంభించారు. రైతులతో పాటు రైతు కూలీలు కూడా చేతులు కలపడంతో వ్యవసాయక రంగంలో ఆందోళనలు ప్రారంభమైనాయి. ఇంతవరకూ కార్మికరంగం మాత్రమే సంఘటితమయిన వ్యవస్థగా ఏర్పడి సంస్థాపరంగా తన కోర్కెల సాధనకు ఆందోళనలు, సమ్మెలు జరుపుతూవచ్చింది. ఇప్పుడు రైతులు కూడ తమ కోర్కెల సాధనకు పోరాడ్డాన పడ్డారు.

వ్యవసాయరంగం మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిది. దీనిని ఆధారం చేసుకుని మిగతా రంగాలలో అభివృద్ధిని సాధించడం సాధ్యమవుతుంది. నూటికి 75 శాతం భారతీయులు వ్యవసాయిక ఉత్పత్తులతో తమ జీవనోపాధిని సాగిస్తున్నారు. వారిలో అసంతృప్తి ఏర్పడిందంటే ఇది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. ఎందుకనగా రైతాంగం కొనసాగించే ఆందోళన మిగతా ఉత్పత్తి రంగాలపై తప్పనిసరిగా తన ప్రభావాన్ని చూపిస్తుంది.

ఈనాడు రైతులు కొనసాగిస్తున్న ఆందోళనలను కేవలం రాజకీయ ఉద్దేశాలతో కొన్ని ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న ఆందోళనల క్రింద తేలిగ్గా కొట్టి పారేయటానికీలేదు. రాజకీయ ప్రతిపక్షాలు రైతుల అసంతృప్తిని సమన్వయపరచి ఆందోళనలు చేయటానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, రైతాంగం యొక్క సమస్యలను వాస్తవ దృక్పథంతో పరిశీలించి పరిష్కరించవలసిన సమయమనివచ్చింది. ప్రస్తుత వ్యవసాయిక అశాంతి అనేక కారణాల వల్ల క్లిష్టంగా తయారైంది. విస్తృతమైన లక్ష్యిక సంక్షోభం, నిరుద్యోగం, అధిక ధరలు, దుర్భిక్షతలో మూలిన కానరాని అత్యవసర వస్తువులు మొదలైనవి వ్యవసాయదారులఆందోళనలకు పురింతచేయుతాత విస్తున్నాయి.

రైతుల ఆందోళనలను కేవలం శాంతిభద్రతల సమస్యగా పరిగణించి కర్కశబలం ద్వారా, తుపాకీ బలం ద్వారా అణచడానికి ప్రయత్నించడం నిరర్థకమే అవుతుంది. ఎక్కువ అధికారాలను ఉపయోగించినప్పటికీ, పైనికదళాలు రైతాంగం యొక్క సమస్యలను పరిష్కరించలేవు.

స్వాతంత్ర్యం వచ్చి మూడు దశాబ్దాలు దాటినప్పటికీ జనాభాలో అత్యధికసంఖ్యాకులైన భారతీయ రైతులు జాతీయ విధానాలలోకాని, ప్రభుత్వ కార్యక్రమాలలోగాని, తగిన గుర్తింపుకు పాండలేదు. మన రైతు సోదరులు కేవలం వరుణదేవుని దయాధర్మాలపై ఆధారపడటమే గాక, విధాన నిర్ణేతల కరుణా కటాక్షాలపై కూడా జీవించవలసి వస్తున్నది. సాధ్యమైనంత సమాజ స్థావర, జంగమ వర్గాలు అభివృద్ధికి పనిచేసే మన ప్రగతిశీలక ప్రభుత్వాలకు రైతాంగం యొక్క సమస్యలు తలకెక్కుతున్నట్లు కనపడటం లేదు.

— వి. కృష్ణారావు



డి. జి. పి. వివరణ

రు. 35 లక్షలతో రైల్వే పోలీసు బలగం పటిష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 10: రైల్వే పోలీసు బలగాన్ని పటిష్టం చేసేందుకు రు 35 లక్షలతో పథకం అమలు జరుగుతున్నదని పోలీసు డైరెక్టరు జనరల్ శ్రీ ఎం. వి. నారాయణరావు వెల్లడించారు.

శుక్రవారంనాడు రైల్వే పోలీసు భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ, వెంటనే 500 మంది కానిస్టేబుళ్లను పెంచుతున్నట్లు ఆయన చెప్పారు.

అవుట్‌పోస్టులుగా ఉన్నవాటిని పోలీసు స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుందనీ, ప్రతి 60 కి. మీ. లకు ఒక రైల్వే పోలీస్‌స్టేషన్ అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు.

విజయవాడ, సికింద్రాబాదులతోపాటు గుంటకల్‌కు కూడా ప్రత్యేకంగా రైల్వే డిస్ట్రిక్ట్ ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

ఒంగోలులో రైల్వే పోలీసు సబ్ డివిజన్ ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

విజయవాడ, విశాఖ, గుంటూరు, వరంగల్లు, జంటనగరాల్లో ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని పెంచుతున్నట్లు ఆయన చెప్పారు అన్నారు.

సభకు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసరు శ్రీ కె. విజయరామారావు అధ్యక్షత వహిస్తూ, రైల్వే పోలీసు భవనం పై అంతస్తు నిర్మాణం కూడా చేపట్టడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

రైల్వే డి. ఐ. జి. శ్రీ జి. గుర్నాథరావు కూడా పాల్గొన్నారు.

రైల్వే ఎస్. పి. శ్రీ జనక్‌రాజ స్వాగతం పలుకుతూ, 1933 నుంచి రైల్వే పోలీసు సిబ్బంది పెరుగుదల లేకుండా ఉండిపోయిందని అన్నారు. సాయుధ రిజర్వు పోలీసు బలగాన్ని పెంచవలసిన అవ్యశకత ఉన్నదని ఆయన చెప్పారు. జరిగిన సంవత్సరాల్లో కంటే 1980 లో రైల్వేల్లో నేరాల సంఖ్యను బాగా అదుపు చేయగలిగామని ఆయన అన్నారు.

బీడీ కార్మికుల ఇళ్ళ నిమిత్తం 1.87 లక్షలు సబ్సిడీ

హైదరాబాదు, జనవరి 10 :

మహబూబ్‌నగర్ జిల్లా, అమరచింతలోని బీడీ కార్మికులకు 125 గృహాలు నిర్మించడానికి బీడీ కార్మికుల సంక్షేమ నిధికి రాష్ట్ర ప్రభుత్వం 1.87 లక్షల రూపాయల సబ్సిడీ ఇచ్చింది.

బీడీ కార్మికులకు ఈ విధమైన పథకం చేపట్టడం రాష్ట్రంలో ఇదే ప్రథమం.

రాష్ట్ర గృహ నిర్మాణ బోర్డు ఒక్కొక్క గృహం 8 వేల రూపాయల ఖర్చులో నిర్మిస్తుంది. ప్రభుత్వం ఈ కార్మికులకు ఇళ్ళ స్థలాలను ఉచితంగా అందజేస్తుంది.

సంక్షేమ నిధి నుండి గృహానికి 1500 రూపాయల సంపన సబ్సిడీ లభిస్తుంది. మిగిలిన 6,500 రూపాయలను నాలు మాత్రలు వడ్డీతో సులభ వాయిదాలపై కార్మికుడు చెల్లిస్తాడు.

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్‌లోనూ కరీంనగర్ జిల్లా కోరట్లలోనూ బీడీ కార్మికులకు పట్టే ఏడాది వంద గృహాలు చొప్పున నిర్మించాలని సంక్షేమ నిధి యోచిస్తున్నది.

అమరచింతలో మొదటి విడత 125 గృహాల నిర్మాణానికి కార్మికమంత్రి శ్రీ బి. వెంకటస్వామి ఈనెల 16వ తేదీన శంకుస్థాపన చేస్తారు. (హి.స.)

'మనమంతా ఒక్కటే' పారిశ్రామిక ప్రదర్శన

హైదరాబాద్, జనవరి 10 :

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో కేంద్ర ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టైజింగ్ అండ్ విజువల్ పబ్లిసిటీ ఆధ్వర్యంలోని ఫీల్డ్ ఎజ్యుకేషన్ కార్యాలయంవారు 'మనమంతా ఒక్కటే' అనే శీర్షికన్ని ఏర్పరిచారు.

2,500 వదరపుటడుగుల ఫ్లోర్‌లో ఏర్పరిచిన ఈ శిబిరంలో, నల్ల, తెల్లని చాయా చిత్రాలు అమర్చారు. బంధువు వర్గాలు, వెనుకబడిన జాతివారు ఆదివాసులు, సాంఘిక న్యాయం, పరస్పర సాంస్కృతికి సాంప్రదాయాలు, స్వేచ్ఛ కోసం పోరాటం మొదలగునవి ఈ చాయా చిత్రాలద్వారా ఈ ప్రదర్శనలో పొందుపరచారు. విశిష్ట మహనీయుల, సంఘవిద్రోహులుగా పరిగణించబడిన వారి ప్రసంగ, చిత్రపటాలను, అపరేషన్ ఫ్యామిలీ ప్లానింగ్ డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శిస్తున్నారు.

ఎలికట్టు గ్రామ ప్రజలపై పోలీసు దౌర్జన్యం

హైదరాబాద్, జనవరి 10 :

నల్గొండ తాలూకా ఎలికట్టు గ్రామ ప్రజలను పోలీసులు బుధవారం నాడు అనవసరంగా వేధించి, వారిపై దమనకాండ జరిపారని, ఇం. కాం. శాసన సభ్యుడు శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.

ఆ గ్రామంలో రెండు వర్గాల మధ్య గత ఆదివారం నాడు చిన్న కొట్లాట జరిగిందని, రెండు వర్గాలలోను కొందరు స్వల్పంగా గాయ పడ్డారని ఆయన ఒక ప్రకటనలో తెలియ జేశారు. దీనిపై నల్గొండ పోలీస్ సూపరింటెండెంట్ ఒక పోలీస్ బెటాలియన్‌ను పంట పొట్టుకు వచ్చి గ్రామస్థులను అమానుషంగా హింసించారని, తలుపులు పగులగొట్టి ఇళ్ళలో జొరబడి ముసలివారిని, స్త్రీలను, పిల్లలను బాదారని, 100 మంది ఆ దెబ్బలకు గాయ పడ్డారని, కొందరికి ఎముకలు విరిగాయని వివరించారు.

తెలంగాణా ప్రజాతిరాధ్యక్షుడి మంత్రి అధ్యక్షుడు శ్రీ కె. అనంత రెడ్డి వెంట వెళ్ళి ఆ గ్రామాన్ని సందర్శించామని, ముఖ్యమంత్రికి, హోంమంత్రికి విషయం వివరించి తగిన చర్యలు కోరామన్నారు.

దినఫలం

11-1-81 ఆదివారం

శక సం. 1902 పుష్యం—21

మేషం : చాల విధాల లాభ దాయకదినం. క్రయ విక్రయాదులందు సుకరమైన దినం. ఆరోగ్యం బాగుంటుంది. రాజకీయరంగాను భవంగలవారికి, క్రీడారంగంలో అనుభవమున్న వారికి లాభదాయకం.

వృషభం : ప్రజ్ఞావంతులే మీరు. అన్ని విధాలా లాభదాయకం. క్రీడా రంగంలో అనేకావకాశాలుంటాయి. రాజకీయంగా బాగుండే దినం. విశ్రాంతికి, శాంతికి తగిన దినం.

మిధునం : ఆరోగ్యం, విశ్రాంతి, అవకాశాలకు ఆకరమైనదినం. ఏ విధంగా లాభించే దినం. డబ్బు చేతికందుతుంది. మీకు క్రీడా రంగంలో అనేకావకాశాలుంటాయి.

కర్కాటకం : ఉత్తమ ఫల ప్రదాయక దినం. ఆలోచనలు ఫలితమవుతున్నవి. సంఘ సేవకో, మిత్రులకు సహాయం చేయుటకో, బంధువులకు సహాయం చేయుటకో కాలం వ్యయించగలరు.

సింహం : ఆరోగ్యానికి చేకూరుటం, వయసు మీరినవారు ఇంకా కష్టపడవలసి రావటం, పరులకు సహాయం చేయవలసి రావటమో, జరిగెదినం. క్రీడా రంగంలో కొన్ని అవకాశాలుంటాయి.

కన్య : ముందు జరుగవలసిన పనులకు తాత్సారమవుతాయి. మనసులో ఏదో కోరతతో బాధపడటం, సంపాదన చాలకపోవటం, రావలసిన ధనం చేతికి రాకపోవటం గమనించదగినదినం.

తుల : పరులకొరకు, సహాయపడాలనీ, సంఘ సేవ చేయాలనీ, దూర బంధువులకు సహాయ పడాలనీ ఆలోచిస్తారు. చిక్కిన అవకాశాలు జారిపోగలవు.

వృశ్చికం : చాల విషయాలు గ్రహించే అవకాశమున్నది. బంధువులకు తన్నినిరిగా సహాయం చేయవలసి రావచ్చు. కుటుంబంలోని పెద్ద వారికి ఏదో యిబ్బంది రావటం గమనించగలుగుతారు.

ధనుస్సు : మీ తాలూకు వస్తువులు పోతాయి. సమయం వర్థ వహించకపోవటం గమనించగలుగుతారు. ఆయోచితంగా ధనాన్ని ఖర్చుపడగల దినం.

మకరం : దూర బంధువులనుండి, అనుకూలమైన వార్తలు వినగలరు. ఇతరులకు చేసిన సహాయం మీకె బాధాకరమవుతుంది. అవకాశాలుంటాయిగాని నియోగించుకోవేమార్గంలేదు.

కుంభం : చిత్ర రంగంలో, అవకాశాలు లభించగలవనే అనిపిస్తుంది. మాటకు విలువ పెరుగుట, తమ్మాలంగా లాభించటం, అందు మూలాన సుఖకాలు లేర్పడటం గమనించగలరు.

మీనం : ప్రయత్నాలు సాగవు. బాధించే మార్గంలేదు. కొన్ని అవకాశాలు చిక్కినట్లే చిక్కిజారిపోతాయి. క్రీడావిరి పూర్తిగా అవకాశాలు ఉన్నదానికి ఆక్షేపణలేదు.

విద్వాన్ కొటుసత్యరంగయ్యశాస్త్రి.

సంక్రాంతినాడు దురాదాలకు సెలవు

హైదరాబాద్, జనవరి 10:

సంక్రాంతి పండుగ రోజున అంటే ఈనెల 14 నాడు దుకాణాలు, పరిశ్రమ ఉద్యోగులు మేరకంగా పని చేసే మొత్తం విదుదలి ఆంధ్ర ప్రదేశ్ దుకాణాల ఉద్యోగుల సహకార్య అధ్యక్షుడు శ్రీ కె. [illegible] ఒక ప్రకటనలో [illegible] తెలిపారు. [illegible] ఉద్యోగులు [illegible] గమనించగలరని ఆయన తెలిపారు.

తెలుగు

అధ్యాయానికి బలైపోతున్న కిలరా కార్యకర్తలు

ఆయ్యా ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖలో కిలరా కంట్రోలు ప్రోగ్రాము క్రింద స్పెషల్ కిలరా కర్తలను ప్రభుత్వము నియమించినది. వీరి జీతములు రు. 350—10—460—15—550 స్కేలు. ప్రైమరీ హెల్త్ సెంటరులో వీరు కిలరా నివారణకు తగు జాగ్రత్తలు తీసుకుంటుంటారు. వీరు సెంటరుకు ఒక్కరు గాని, ఇద్దరు గాని ఉంటారు. అనగా 80వేల జనాభా నుండి లక్ష జనాభా పైన వీరు దర్శించుచుండవలయును. అందుకుగాను వీరికి ప్రయాణ ఖర్చులకుగాను నెలకు, రూ 20.00 యిచ్చుచున్నారు. నెలకు రూ. 20.00లులో ప్రైమరీ హెల్త్ సెంటరులోని ఎన్ని గ్రామములు యీ కార్యకర్తలు దర్శించగలరు. లక్ష జనాభాలో ఎంత జనాభాను దర్శించగలరు.

ఇదే వైద్య ఆరోగ్య శాఖలో పని చేసే ఇతర ఉద్యోగుల వేతనాలను పట్టికలో పరిశీలించండి.

		ఎమ్.టి.ఎ. నెలకు	జనాభా (సుమారు)	గ్రామములు (సుమారు)	ఇతరములు
1.	స్పెషల్‌కిలరా కార్యకర్తలు	రూ. 20—00	80వేలనుండి ఒక జనాభాపైన	40 పెద్దగ్రామాలు మొదటిపు + —100పైన	కేటగిరీలు
2.	మలేరియా కార్యకర్తలు	25—00	10వేలనుండి 15వేలవరకు	చిన్నగ్రామములు 5నుండి 7పెద్ద గ్రామములు +	ఇన్‌స్పెక్టర్ ప్రమోషన్ 8వ 15చిన్నగ్రామంలు అర్హులు.
3.	హెల్త్ అసిస్టెంట్స్	55—00	40వేల నుండి 50వేలవరకు	20గ్రామములు +50 చిన్నగ్రామాలు	—డిటో—
4.	నాన్‌మెడికల్ అసిస్టెంట్సు	75—00	40వేల నుండి 50వేలవరకు		

మాకు అసోసియేషన్స్ లేవు. కావున మమ్ము పట్టించుకునే వారు లేరా? బలపంతులదే రాజ్యమా? పత్రికా ముఖముగా ప్రభుత్వాన్ని, అధికారులను అర్థిస్తున్నాను. వ్యాయాన్ని చేకూర్చండి.

పి. శంకరయ్య, ప్ర. హె. సెం., ఒ. డి. చెరువు, కదిరి తాలూకా, (అనంతపురం).

ఒక సంఘం ఉండాలి

ఆర్యా, 1981 జనవరి 17, 18 తేదీలలో హైదరాబాదులో ఆంధ్ర రాష్ట్ర స్వాతంత్ర్య సమర యోధులమహాసభ జరుపుతున్నామని, పదవ మహాసభల ఆహ్వాన సంఘం వారు ప్రకటించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచార్యుల వారు, ఉపాధ్యక్షులు శ్రీ పరకాల శేషావతారం, శ్రీ కందుల వోబుల రెడ్డి ఉన్నారు. వీరందరు మంత్రులే. సభకు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షతన జరుగనున్నది. సభకు కేంద్ర ప్రభుత్వ హోం మంత్రి విదేశాంగ శాఖమంత్రి హాజరవుతున్నారు. గాన ఈ మహాసభలు ప్రభుత్వ పక్షంగా జరుపక పోయినా, ఇవి పూర్తి ప్రభుత్వ సహాయ సహకారాలతో జరుపబడుచున్నవనే విషయం విస్పష్టమే. ఇది చాలా ముదావహమైన విషయం. రాష్ట్రంలో స్వాతంత్ర్య సమర యోధులు పెక్కు సమస్యల నెదుర్కొంటూ, వాని పరిష్కారం కానక బాధ పడుచున్న ఈ స్థితిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాధికారులు ఆహ్వానించి ఈ సభలు జరపదలచినందులకు అహ్వాన సంఘం వారెంతయూ అభినందనీయులు.

ఈ సందర్భంలో ఒక విషయం ప్రస్తావించవలసి యున్నది. రాష్ట్రం కొంత కాలంగా స్వాతంత్ర్య యోధుల తరపున రెండు సంఘాలు పని చేయుచున్నవి.

ఇది అంత వాంఛనీయమైన పని కాదు. ఉండేవి స్వాతంత్ర్య సమరయోధుల సంఖ్య బాగా తగ్గి పోయినది. నాకింకనూ తగ్గి పోతున్నది. కనుక వీరందరూ ఒకే సంఘంగా ఏర్పడి చేయుట ఎంతయో సమంజసము, సరము. ఆ రోజున వారి సమస్యలు సంతంగా పరిష్కరించేందుకు అవుములు కలుగును.

ఈ మహాసభల ఆహ్వాన సంఘం స్వతంత్రంగా అందరి స్వాతంత్ర్య యోధుల నిమిత్తమూ జరుపుచున్నారు గాని, ఏదో యొక సంఘం తరపున పుట లేదని విశ్వసిస్తున్నారు. క

ఆపమాయకులను మభ్యపెట్టే ఉద్యమాల అణచివేత

నిజామాబాదు, జనవరి 10: అమాయక ప్రజలను మభ్యపెట్టి ఏదో సాధిద్దామనుకొని, తమ స్వార్థ ప్రయోజనాలు నాశనమవటం లాంటి త్యాగాలను ప్రభుత్వం సమర్థించబోదని, ఇటువంటివారు తమ పిచ్చి ఉద్యమాలను ఆపి వేయడానికి ప్రభుత్వాన్ని వెనుకాడబోదని ఎక్సైజ్ మంత్రి శ్రీ సి. జగన్నాథరావు హెచ్చరించారు.

గత ఆదివారం తేదీ భీంగల్ తాలూకా భీంపల్లి గ్రామంలో నిజామాబాద్ నుండి గడ్కోలపాలు వరకున్న ఎత్తిపోతల పథకం పూర్తి అయి, పరకు పెడిగించే కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేసి తదుపరి ఒక బహిరంగ సభలో పై హెచ్చరిక చేశారు.

ప్రజలు ఆశించినన్ని సదుపాయాలు ప్రభుత్వం అభివృద్ధిపరుస్తున్నామని వాగ్దానమనీ, దీనికి కారణం నిధుల కొరత వల్ల ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం అలోచించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నందు వల్ల అన్ని పనులు ఒకేసారి పూర్తి కావడం లేదని అయిన తెలిపారు.

కొత్తగా ప్రయోజనాలను కాపాడాలన్న ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వ ధోరణిని లక్ష్యపెట్టకుండా ఇటీవల మంత్రి పదవిలో ఉన్నవారు, అధికారులకు లేదా అని ప్రజల వర్గం సమావేశమై కొత్తగా 40 కోట్ల వర్షిస్తూ ఈ మేరకు కరవ్రాలపైనుండి రూపాయల రాయితీలను తగ్గించినట్లే, చారు.

ప్రతి సంవత్సరం ప్రతి జిల్లాలో 50 నుండి 60 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణాన్ని చేపట్టాలని కూడా శ్రీ పి. జనార్దన్ రావు కరీంనగర్ పంచాయతీ నిర్ణయించినప్పుడు, ఇప్పటివరకు ఇళ్ళ నిర్మాణం కింద ఇచ్చిన ఒక సమావేశంలో కనీసం ఇప్పుడు 400 ఇండ్లు నెమ్మదిగా పేదలకు ఇవ్వడం సమర్థించినందుకు రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం పక్షపాతం కర్త అయిన టమను అడ్డుకోలేదని, ఆయన చెప్పారు. మరి ఒక రాత్రింతా పైన్‌లో పెట్టి రోజున్న, భువనా మహిళా మంత్రి శ్రీ మరుంగా పదవి వేశారని శ్రీ జనార్దన్

టి. బాలాగౌడ్ ప్రసంగిస్తూ, జిల్లాలో ఎల్లారెడ్డి, మద్నూరు తాలూకాలు పూర్తి వెనుకబడిన ప్రాంతాలనీ, అటువంటి ప్రాంతాలకు ప్రభుత్వం లభ్యతల ప్రాధాన్యతనివ్వాలనీ ప్రతిపాదించినట్లుగా తెలిపారు.

తాలూకాలోని నుండి కొందాపూరు గ్రామానికి నిజామాబాద్ నుండి కోటగిరి వరకు ఉన్న 38 కిలోమీటర్ల రోడ్డులోపంచర రోడ్డుగా చేయుచుపనికి ఉన్న 16 కిలోమీటర్ల రోడ్డును అత్యవసర నిధుల కింద వెంటనే పూర్తి చేసేట్లు చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. [హి. స.]

నిజామాబాద్ జిల్లా

జగిత్యాల పట్టణం- అభివృద్ధికి నోచుకోలేదా?

జగిత్యాల, జనవరి 10: జగిత్యాల పట్టణం దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోలేదనీ, ఈ పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశం మంత్రులకు, అధికారులకు లేదు అని ప్రజల వర్గం సమావేశమై రైతులకు 40 కోట్ల వర్షిస్తూ ఈ మేరకు కరవ్రాలపైనుండి రూపాయల రాయితీలను తగ్గించినట్లే, చారు.

ఇటీవల విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహ రావు కరీంనగర్ పంచాయతీ సమావేశంలో ఇళ్ళ నిర్మాణం కింద ఇచ్చిన ఒక సమావేశంలో 400 ఇండ్లు పెద్దపల్లి పేదలకు ఇవ్వడం సమర్థించినందుకు రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం పక్షపాతం కర్త అయిన టమను అడ్డుకోలేదని, ఆయన చెప్పారు.

మునిసిపాలిటీలు ఇటీవల లక్షల రూపాయలు వెచ్చించి రోడ్డు, మురుగు కాలువలు బాగు చేయించారని చేసిన ప్రకటన పట్టి బూటకమనీ, చిన్నపెద్ద నాయకులు కాంట్రాక్టర్లు అనే పేరు పెట్టుకొని అధికారులతో బాలాపి అయినారని ప్రజలు ఆలోచించారు.

విద్యుచ్ఛక్తి కాక మీటర్ కనెక్షన్‌కు ఇతర పనులకు బిల్లులలో లంచం తీసుకోవడమే వ్యయంగా పెట్టుకున్నారని ప్రజలు పేర్కొన్నారు.

అనుమతిలో పథకాన్ని పనులు జరిపి, ఇసుక, చక్కెర, సిమెంటును నల్లబజారులో విక్రయిస్తున్నారనీ, బస్టాండులో నిర్వహణ సక్రమంగా లేదనీ, కొంతమంది నాయకులు సమస్యలు సృష్టిస్తున్నారని శ్రీ జనార్దన్ తెలిపారు.

మునిసిపాలిటీలో ఒక ఆదాయాన్ని నిర్వహణ జరుపాలనీ, బ్లాక్ మార్కెట్‌ను, విద్యుత్ శాఖలో అవినీతి నిరోధించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

ఈనాటి చివరి వారంలో లభించిన సమాచారం ఉద్యమాన్ని చేపట్టి ప్రజల్లో పర్యటనకు ఉపయోగపడుతున్నట్లు అయిన తెలిపారు. [హి. స.]

కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు

జగిత్యాల, జనవరి 10: జగిత్యాల, మెట్‌పల్లి, సమితులలో కుటుంబ నియంత్రణ పథకాలు ప్రత్యేక బిలాలు నిర్వహించారు.

జగిత్యాల సమితిలో మండలాభివృద్ధి అధికారి శ్రీ బి. లింగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరరావు, మెట్ పల్లి సమితి మండలాభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక బిలాలు నిర్వహించారు. [హి. స.]

నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెట్

జగిత్యాల, జనవరి 10: జగిత్యాల పట్టణంలో నిత్యావసర వస్తువులను నల్ల బజారులో అమ్ముతున్నప్పటికీ, అధికారులు నిర్లక్ష్యంగా ఉండడాన్ని జనతా యువమోర్చా తీవ్రంగా ఖండించింది.

జనతా యువమోర్చా కార్యదర్శి శ్రీ పుప్పాల సత్యనారాయణ ఒక ప్రకటనలో, ఇటీవల జగిత్యాల పట్టణంలోని లోగోన్ షేషన్ కార్యాలయం తొలగింపులో జీరర్లనుండి అధికారులు అంతాలు తీసుకుని యథాతథంగా లోగోన్ కార్యాలయం ఉంచేశారని, ఆరోపించారు.

అధికారులు అధీకృత మనిషేల్లో, మామూలు ప్రజలు ఇళ్ళలో శని సమయంలో అధికారులు దాడి చేసి వారి కార్యాలయం రద్దు చేశారని అయిన ఒక ఆరోపణలో పేర్కొన్నారు. రెండు నెలల తర్వాత చక్కెర మార్కెట్ కార్యాలయంపై ఇన్స్పెక్టర్లు దాడి చేయడం విషయం తెలుసుకున్న ప్రజలు దుకాణానికి వరుసగా తాళాలు రద్దయిన విషయం విని పాలకులైనారు. కార్యాలయం చక్కెర పాండదాపికి వారు తూకాలే. కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారనీ, పామాలిన్, గోధుమలు వంటి ఇతర నిత్యావసరవస్తువులు గడువులేనివిగా నాశనమవుతాయని అమ్మడం లేదని అయిన తెలిపారు. (హి. స.)

బస్సులు వెయ్యకపోతే పన్నుల చెల్లింపు బంద్

జగిత్యాల, జనవరి 10: జగిత్యాల సమితిలోని దొంతపూరు గ్రామ ప్రజలు తమ గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించని పక్షంలో అన్నిరకాల పన్నులు చెల్లించేదీ నిలిపి వేయగలమని హెచ్చరించారు.

ఈనెల 28 తేదీ నుండి ఈ పథకం అమలు అయ్యేలా ఉద్యమాన్ని చేపట్టి ప్రభుత్వ పర్యటనకు అడ్డుపడుతున్నట్లు అయిన తెలిపారు. [హి. స.]

మెట్‌పల్లి సమితిలో సంక్షేమ కార్యక్రమాలు

జగిత్యాల, జనవరి 10: మెట్‌పల్లి సమితిలో బలహీన వర్గాల వారికి 2500 గుడిసెల నిర్మాణాన్ని, 35 సామూహిక వ్యవసాయ బావుల నిర్మాణం చేపట్టినట్లు మండలాభివృద్ధి అధికారి శ్రీ కే. నిజాముద్దీన్ తెలియజేశారు.

ఇంత వరకు 2200 గుడిసెలనిర్మాణం, 35 బావుల నిర్మాణం పూర్తి అయ్యాయనీ, 30 ఆయిల్ ఇంజన్లు, రెండు విద్యుత్ బోర్లు, ఈ బావులకు అమర్చారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ టి.ఎస్. జోషి.

పామాలిన్ ధర రు. 8.50

హైదరాబాదు, జనవరి 10: రాష్ట్ర వ్యాప్తంగా పౌర సరఫరాల విభాగం క్రింద పామాలిన్ అయిల్‌ను కిలో 8.50 రూపాయలకు సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. (హి. స.)

బి. ఎస్. రామన్

హైదరాబాదు, జనవరి 10: నీటిపారుదల, విద్యుత్ విభాగం ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ బి. ఎస్. రామన్‌ను శ్రీ పి. శ్రీనివాస శాస్త్రి స్థానే రాష్ట్ర విద్యుత్ బోర్డులో పర్యటనగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. (హి. స.)

ఫిబ్రవరిలో ఇందిరా కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు

రాజమండ్రి, జనవరి 10: ఫిబ్రవరి నెలలో రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) కమిటీ పునర్వ్యవస్థీకరణ జరిగిన వెంటనే అన్ని జిల్లాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు జరపడానికి కాంగ్రెస్ (ఐ) అధిష్టాన వర్గం నిర్ణయించిందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణ తెలియ జేశారు.

రాజమండ్రిలో పార్టీ కార్యకర్తలు గురించి ప్రస్తావిస్తూ ఒక్క ఈ పట్టణం లోనే కాక దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నందువల్లనే అధిష్టానవర్గం పట్టణంలో ఒక కమిటీ ఎన్నుకోవాలని నిర్ణయించిందని శ్రీ రావు తెలిపారు.

పార్టీ బాధ్యతలలో పిలుపు గురించి పట్టించుకోకుండా యువ కాంగ్రెస్ (ఐ) స్త్రీలు, కార్యకర్తలు హరిజన, గిరిజన, పేద, వెనుకబడిన తరగతుల అభివృద్ధికై కృషి చేయాలని అయిన విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి గాంధి పట్ల అపార నమ్మకమున్న ప్రజాసముదాయాల సమస్యల పరిష్కరణకు కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు, యువ కాంగ్రెస్ (ఐ) కృషి చేయాలని శ్రీమతి గాంధి ప్రజలకు చేసిన వాగ్దానాన్ని అమలు చేయడంలో సహకరించాలని ఆయన కోరారు. (హి. స.)

రాజధానిలోని మురికివాడల్లో 17 సమగ్ర ఆరోగ్య కేంద్రాలు

హైదరాబాదు, జనవరి 10: జంటనగరాలలోని మురికివాడలలో 18 సమగ్ర ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించి ఇంతవరకు 17 కేంద్రాలను స్థాపించింది. మరో కేంద్రాన్ని స్థానిక యాకుత్‌పురా హరిజన మురికివాడలో నెలకొల్పారు.

దీనికి రాష్ట్ర మహిళాశిశుసంక్షేమ మంత్రి శ్రీమతి పరోటి పుల్లారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. వారికి ఒకరోజు ఈ కేంద్రాలలో మురికివాడల నివాసులకు, వైద్యపరీక్ష చేసి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారు.

ఈ కేంద్రాల సమితిరుమను స్వయంగా పరికించడానికి యూనిసెఫ్ ఉపాధ్యక్షులు కుమారి జాన్సి బాడింగ్టన్ మూడురోజుల పాటు రాష్ట్రంలో పర్యటిస్తారు.

ఆరోగ్య కేంద్రంతోపాటు మురికివాడలో నిర్మించిన బాలవాడిని పట్టణ మునిసిపల్ సంస్థ మహిళాభివృద్ధి / పథకం డైరెక్టరు శ్రీ రాజ గోపాలారావు ప్రారంభిస్తారనీ, మురికివాడల ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని యువకాంగ్రెస్ [ఐ] నాయకుడు శ్రీ సి. హెచ్. విజయానంద రావు విజ్ఞప్తి చేశారు. (హి. స.)

గ్యాబియల్ హైస్కూలు టీచర్ల సమ్మె

హైదరాబాద్, జనవరి 10: నల్లకుంటలోని సెంట్రల్ గ్యాబియల్ ఎడ్యుకేషనల్ సెంటర్ హైస్కూలు ఉపాధ్యాయులు జరుపుతున్న ధర్నా, సమ్మె గురువారంనాటికి నాలుగు రోజులయింది. ఈ సమితిలోని దాదాపు 60 గ్రామాల్లోని అందరికీ ఇళ్ళ స్థలాలు మంజూరు అయినట్లు శ్రీ నిజాముద్దీన్ తెలిపారు. (హి. స.)

విషయాన్ని కార్యనిర్వహణ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు. కొర్కెలు పరిష్కరించుకోవడం పరిష్కరించుకోవాలని ఉపాధ్యక్షుడు శ్రీ పి.భాస్కర్ జోక్యం కలుగ ఖాన్నారు.

కాగా సభ్యుడు శ్రీ ఎన్. రాఘవరెడ్డి ధర్నా శిబిరాన్ని సందర్శించారు. వెంటనే ఉపాధ్యాయుల కోర్కెలను పరిష్కరించాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు.

మెడికల్ షాపులపై 26 కేసులు

హైదరాబాద్, జనవరి 10: అదనపు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోలర్ శ్రీ పి. రామచంద్రరావు ఆదేశానుసారం అసిస్టెంట్ కంట్రోలర్ శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి తమ సిబ్బందితో కర్నూలు, అనంతపురం, కడప, తిరుపతిలో ఇటీవల దాడులు జరిపారు. మెడికల్ ప్రాక్టీషనర్లు బిల్లులు లేకుండా మందులు అమ్మినందుకు 26 మందిపై కేసులుపెట్టారు. దర్యాప్తు జరుపుతున్నారు.

హత్యా ప్రయత్నం

జగిత్యాల, జనవరి 10: మెట్‌పల్లి తాలూకా చిన్న మెట్‌పల్లిలో గడ్డం రాజయ్యపై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి జరిపారు.

గత రెండు రోజుల క్రితం సాయంత్రం స్వంత బియ్యం మిల్లులో పడుకొని ఉండగా ఈ హత్యా ప్రయత్నం జరిగింది. శ్రీ రాజయ్యకు మూడు కత్తిపోట్లు తగిలాయి. పాత కక్షలు హత్యా ప్రయత్నానికి కారణమని భావిస్తున్నారు. [హి. స.]

మీ సంక్రాంతి షాపింగ్ కొరకై ప్రత్యేకంగా వచ్చినవి

★ అల్లంజా చీరలు
★ బెడ్‌షీట్లు
★ దిండు గలేబులు మరియు
★ చీరలు
★ న్యూటెంగులు
★ షర్టింగులు &
★ డ్రెస్ మెటీరియల్స్

20% నుండి 40% వరకు

గొప్ప తగ్గింపు

మహారాష్ట్ర మిల్స్ డైరక్ట్ ఎగ్జిబిషన్ -కం-సేల్స్

ఎస్.డి.హాల్, రాంకోఠి, హైదరాబాద్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S.NageswaraRao at the Andhra Patrika Press, Basheer Bagh Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones :30552, 3[illegible]

ఉదితం! శుభవార్త! ఉదితం!

ప్రభుత్వం — రాజ్యం

పూర్వకాలంలో రాజ్యాలమీదనూ, రాజులమీదనూ మన పెద్దలు ఎన్ని ప్రమత్తులు చేసి ఏటి దినాల్లోనూ అలాగే పాలనికి అలాంటి భావాలే వున్నాయి. 'మేనరిటీ వుంటేచాలు వోట్లప్రభుత్వం సాగేగా నడుస్తూందని పూహించేవిధంగా నేటి ప్రజలు, పాలకులు లేరు. ఎన్ని ప్రభుత్వాలుమారినా, పాలకులు మారినా, రాజ్యాంగ యంత్రాంగం మాత్రం వోపద్ధతిలో నడుస్తున్నా సమాజంలో అన్ని వర్గాలకు ఎదోవిధంగా అన్యాయం జరుగుతుందని విమర్శకులు వింటూనే వున్నాం.

మూవులకు మంచి ప్రభుత్వంవుందని అనేటంతకు తెలియదు. అదే దేవుని రాజ్యం. రాజులకు రాజు — ప్రభువులకు ప్రభువు — యేసుక్రీస్తు దాని అధిపతి. ఆయన భుజముల మీద రాజ్యం యొక్క భారంవుంది. ఆశ్చర్యకరుడు— ఆలోచన కర్త— బలవంతుడైన దేవుడు— నిత్యుడగు తండ్రి— సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు అయిన రాజ్యానికి అంతం లేదు. మితిలేకుండా దానికి వృద్ధియు క్షేమము కలగుతాయి న్యాయమును, నీతి నలమట రాజ్యమును స్థిరపరచడానికి ఆయన నీవో నమానీమధ్యి రాజ్యపరిపాలన చేస్తాడు.

ఈనాటంటే క్షేమకరమైన ప్రభుత్వం మనం కోరుకోవాలి. ఈనాడే మాకు వ్రాయండి. ఈ రాజ్య యంత్రాంగాన్ని తెలియజేయు గ్రంథాన్ని మీకు పుస్తకంగా పంపుతాము.

ఎ. యం. జి., పిట్టు బాక్సు 1820

హైదరాబాద్—500048, (ఆం. ప్ర.)

1956-1981
ఇరవైఐదు సంవత్సరాలలో



హీరో
ఎంతో ప్రగతిని సాధించింది
ముందు
ఎంతో సాధించవలసి ఉంది

రజతోత్సవ సంవత్సరం

నాణ్యతలోను, ఆర్థిక పరంగాను
పారంపర్యతను, కొనసాగిస్తూనే ఉంది

ఇరవై ఐదు సంవత్సరాల క్రితం వాడిన లేత మొక్క నేడు వికసించిన పూల వనం అయింది. పెరుగుతున్న సవాళ్ళను ఎదుర్కొంటూ, ప్రతి సంవత్సరం పూర్తిచేసిన ప్రగతే అందుకు కార్యాధారం.

ఇంత అద్భుతమైన ప్రగతి సాధన యాదృచ్ఛికం కాదు వ్యాపార దక్షత, ముందు చూపుతోపాటు ఇంజనీరింగ్, మార్కెటింగ్, పరిశోధన రంగాలలో వృత్తి పరమైన మేధావుల కార్యదీక్ష ద్వారా సాధ్యపడింది.

రజతోత్సవం జరుపుకుంటున్న ఈ తరుణంలో ఇంత ప్రగతికి కారకులయిన వారికి హీరో కృతజ్ఞతలు తెలుపుకుంటోంది. వని వార్లకు, వస్తువులను సమకూర్చిన వార్లకు, డీ-అపరేటివ్ డీలర్లకు, అందరికంటే కూడా అమూల్యమైన వాతావరణ వార్లకు—వీరి ఆదరణ లేనట్లయితే ప్రగతి లేదు, సాధించేవి లేవు, రజతోత్సవం లేదు.

వీలయినంత తక్కువ రకంలో, భారతదేశంలో అత్యధికంగా అమ్ముడుపోయే సైకిలుగా ఉండటానే ముందు సంవత్సరాలలో వాడ్కలలో ఇంకా హెచ్చు స్థాయిని చేరుకునేందుకు హీరో ప్రతిజ్ఞ పూనింది.

HERO CYCLES PRIVATE LTD. HERO

హీరో సైకిల్స్ ప్రైవేట్ లిమిటెడ్,
లూధియాన

భారత్ సహా పేద దేశాలకు బ్రిటన్ సహాయంలో కోత

లండన్, జనవరి 10 బ్రిటన్ విదేశీసహాయంలో బాగా కోత పెట్టి నందు వల్ల పేద దేశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం కలిగింది, భారత్ లోని అభివృద్ధి పథకాలకు కూడా ఆటంకాలు ఏర్పడినాయి.

1980 లో బ్రిటన్ విదేశీసహాయం 34.4 కోట్ల పౌండ్ల నుంచి 26.9 కోట్ల పౌండ్లకు తగ్గిపోయింది. తగ్గుదల శాతం 22.

బ్రిటన్ ఆర్థిక సహాయం పొందుతున్న దేశాలలో భారత్ ఒకటి. భారత్‌కు బ్రిటన్ నుంచి ఎక్కువ రుణాలు అందుతున్నాయి. గత ఏడాదితో బ్రిటిష్ రుణసహాయం భారత్‌కు 34శాతం తగ్గిపోయింది.

1979లో 12.2 కోట్ల పౌండ్లు లభించగా, 1980లో ఎనిమిది కోట్ల పౌండ్లు మాత్రమే లభించాయి.

1979 సెప్టెంబరు నుంచి 1980 సెప్టెంబరు వరకు బ్రిటన్ విదేశాలకు 70 కోట్ల పౌండ్ల రుణసహాయంచేసింది.

1978—79 లో 80 కోట్ల పౌండ్ల సహాయంచేసింది. దీన్ని బట్టి పేద దేశాలకు బ్రిటన్ సహాయం బాగా తగ్గిపోయినట్లు స్పష్టమవుతోంది.

ప్రపంచ అభివృద్ధి ఉద్యమం తృతీయ ప్రపంచ దేశాల అవసరాల గురించి బ్రిటన్‌లో ప్రచారం చేస్తున్నది. పేదదేశాలకు సహాయం తగ్గించిన దేశాలలో బ్రిటన్ పాటు అమెరికా, తదితర పాశ్చాత్య దేశాలు కూడా వున్నాయి.

సాంగ్లీలో జరుగుతున్న జాతీయ కబడ్డీ పోటీలలో ఆంధ్ర తరపున పాల్గొంటున్న పురుషుల జట్టు.

సాంగ్లీలో జరుగుతున్న జాతీయ కబడ్డీ పోటీలలో ఆంధ్రతరపున పాల్గొంటున్న స్త్రీల జట్టు.

ఆదాయపన్నుశాఖలో

జనవరి 16 నుండి బకాయిల క్లియరెన్స్ పక్షోత్సవాలు

హైదరాబాద్, జనవరి 10 ఆదాయపన్నుశాఖ జనవరి 16 నుండి 31 వరకు రాష్ట్రమంతటా బకాయిలు, రిఫండ్స్ క్లియరెన్సు పక్షోత్సవం' జరుపుతుంది.

రిఫండ్సు, మ్యూన్సిపల్ పన్ను డిమాండ్లకు సంబంధించిన అంశాలను పరిష్కరించేందుకు ఈ సమయంలో ప్రత్యేక శిబిరాలు జరుగుతాయని ఆదాయం పన్ను కమిషనర్ శ్రీ టి. ఎస్. ఆర్. నరసింహం తెలియజేశారు.

గత ఆగస్టులో క్లియరెన్సు వారోత్సవం జరిగిందనీ, ఆ సమయంలో ఒక కోటి 25 లక్షల రూపాయలకు సంబంధించిన 2935 కేసులు పరిష్కరించబడ్డాయని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో ఆదాయం పన్ను బకాయిల మొత్తం 14కోట్ల 25 లక్షల రూపాయలు వుందనీ, ఇందులో 9లక్షల 52 వేల రూపాయలు తిరిగిరానివి, కొన్ని లాంచనాలు ముగిశాక ఈ మొత్తం రద్దు చేయబడుతుందని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా వ్యవసాయరాష్ట్రం గనుక పన్ను ఎగవేసే వారి సంఖ్య పెద్దగాలేదని ఆదాయం పన్ను కమిషనర్ శ్రీ ఎం. ఎస్. నారాయణన్ పేర్కొన్నారు.

విజయవాడలో మూడురోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 10: గతరాత్రి, ఈ ఉదయం ఇక్కడ జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మరణించారు.

కృష్ణలంకలో గత రాత్రి సిటీ బస్సు తిరుగుతూ రామదాసు (38) అనేవ్యక్తి గాయపడి, తరువాత ప్రాణాలు వదిలాడు.

ఈ ఉదయం పటమటవద్ద ఒకస్కూలు బస్సు తప్పతీసుకుని కాగా, అరవపల్లి విజయనాగ బలరామకుమార్ అనే నాలుగేళ్ల బాలుడు మరణించాడు. బస్సులో దాదాపు నలభై పిల్లలు ఉన్నారు కాని ఎవరికీ పెద్ద గాయాలు లేవని పోలీసులు చెప్పారు.

ఉదయం రామవరప్పాడువద్ద జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో శివకుమార్ అనే 12 ఏళ్ల బాలుడు మరణించాడు. దర్యాప్తులు సాగుతున్నాయి.

ఆడ నౌకర్ల సంఘం

విశాఖ ప్రాంతంలో ఇళ్లలో పని చేసే ఆడ నౌకర్లు సంఘటితమవుతున్నారు.

వారిలో కొందరు "విదర్భ మొల్క ఆడ నౌకర్ల సంఘం (ఇంటి పనులుచేసే ఆడ నౌకర్ల సంఘంగా ఏర్పడ్డారు.

ఈ సమాజికి తాము కన్వీనర్‌నని కుమారి రూపా కులకర్ణి ప్రకటించు కున్నారు. 1969 సంవత్సరపు మహారాష్ట్ర, మరాఠీ, హిందీ, అధి ఆడ కూలి పని చేసే వారి శాసనంలోని షెడ్యూలులో "రక్షణ లేని కార్మికులు"గా ఇళ్లలో పనిచేసే ఆడ నౌకర్లను చేర్చాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

రోజుకు ఎనిమిది గంటలు ఇంట్లో రాత్రిచేసే ఆడ నౌకరు కనీసం నెలకు వేతనం రెండు వందల నలభయి రెండు రూపాయలు ఉండాలని, నెలలో రెండు జీతంతో కూడిన సెలవులుండాలని కుమారి కులకర్ణి నాగపూర్‌లో పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఆడ నౌకర్లకు దీపావళికి నెలోకజీతం బోనస్‌గా ఇవ్వాలని ఆమె కోరారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

బుధవారం 14 వ తేదీ బ్రహ్మాండమైన విడుదల
ఉదయం ఆటతో ప్రారంభం!



రాజేశ్వర్ ఎంటర్‌ప్రైజెస్
దేవుడుమావయ్య
కళాకళంకెక్కెను భక్తులు దేవుడేబిరుదిచ్చెను దేవుడుమావయ్య శ్రీనాథ
నిర్మాణ సారథ్యం జి.రాజేంద్రప్రసాద్

సుధాష్ ఎ/సి హైదరాబాద్ | సంధ్య 70 ఎం.ఎం. ఎ/సి హైదరాబాద్ | రీగల్ కైరతాబాద్ & హైదరాబాద్
రోజూ ఉ. 11—00 గంటలకు
కమల్ చాదర్‌ఘాట్, హైదరాబాద్ | శోభ మహాల్ అమీర్‌పేట | ? సికింద్రాబాద్
అంబే ఖమ్మం | వెంకటేశ్వరం నిర్మల్ | వెంకటరామాకళామందిర్ ఎ/సి వరంగల్
అడ్వాన్సు బుకింగ్:— సుధాష్, రీగల్ మరియు కమల్‌లో రేపటి నుండి రోజూ ఉ. 11 గంటలనుండి మ. 1 గంట వరకు కలదు.

రాష్ట్ర అథలటిక్ పోటీలు

800 మీటర్ల పరుగులో కృష్ణబోస్‌కు ప్రథమస్థానం

కాకినాడ, జనవరి 10 విన్న ఇక్కడ ప్రారంభమైన రాష్ట్ర అథెలటిక్ పోటీలలో సికింద్రాబాద్‌కు చెందిన కృష్ణబోస్ మహిళల 800 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం పొందారు.

తెనాలికి చెందిన ఎం.బాలస్వామి బాలుర హైజంప్ పోటీలో ప్రథమ స్థానం పొందాడు. నిన్నటి పోటీల ఫలితాలు:ఇ: పురుషుల 1500 మీటర్లు— 1 ఎం. కేలవన్ (సికింద్రాబాద్) 2 ప్రభాకర్‌రావు (దక్షిణ మధ్య రైల్వే) 3 జేనర్జీబాబూ (విశాఖపట్నం).

స్త్రీల 200 మీటర్లు:—

1 నళినీరాజకుమారి (దక్షిణ మధ్య రైల్వే) 2. సంగీతాసేన్ (రేణిగుంట) 3. ఎ. లక్ష్మీ రాజ్యం (దక్షిణమధ్య రైల్వే) స్త్రీల 800 మీటర్లు:—

1 ఎం. కృష్ణబోస్ (దక్షిణ మధ్య రైల్వే) 2 ఎ. పీరమ్మ 3 రేణుకాదేవి (వరంగల్).

బాలుర హైజంప్:— 1 సునీల్ కుమార్ 2 ఎ.ఎస్.ఎస్. ప్రసాద్ 3 శ్రీనివాసరావు.

17 ఏండ్లలోపు బాలుర పోల్‌వాల్ట్:— 1 టి. అప్పారావు (శ్రీకాకుళం), 2 బి. త్రినాథరావు 3 సత్యనారాయణ (తూ.గో.)

15ఏళ్ల లోపు బాలురు హైజంప్:—1 ఎం. బాలస్వామి (తెనాలి), 2 బి. శ్రీనివాసరావు (ప. గో.) 3 కె. రాధాకృష్ణ.

సబ్‌జూనియర్ షాట్‌పుట్:— 1 బి. శ్రీనివాసమూర్తి (ప. గో.) 2 ఎం. వెంకటేశ్వరరావు(తూ.గో.)3గాడ్‌పీర్(అనంతపూర్) బాలికలు 800 మీటర్లు: 1 తారామతి (గోల్కొండ) 2 శాలిని (పశ్చిమ గోదావరి) 3 ఎ. అన్నపూర్ణ (తూర్పు గోదావరి).

16 ఏళ్ల బాలికలు జావెలిన్ త్రో:— 1) విజయలక్ష్మి (అనంతపురం) 2 (ప్రేమావతి 3 లక్ష్మీరాజ్యం [గుంటూరు:].

జూనియర్లు 600 మీటర్లు 1 ఎస్. కళావతి (గుంటూరు) 2 వి. జె. రోజ 3. పద్మరాజా.

క్రీడలు, యువజన సర్వీసుల డైరెక్టర్ శ్రీ డి. కామకృష్ణయ్య ఈ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పోటీల ప్రారంభానికి ముందు వెయ్యి మంది క్రీడాకారులు కాకినాడ వీధులలో ఊరేగింపు జరిపారు.

బాడ్మింటన్ రిఫరీలు

గుంటూరు, జనవరి 9 : వచ్చేనెలలో ఇటీవల జరిగిన అంతర్ జిల్లాల బాల్ బాడ్మింటన్ పోటీల సందర్భంగా జరిగిన రిఫరీ పరీక్షలలో ఎంపికైన వారు ఉత్తీర్ణులయ్యారట్లు ఆంధ్ర బాల్ బాడ్మింటన్ పీక్ రిఫరీ శ్రీ కె. బాలశౌరయ్య నేడిక్కడ ఒక ప్రకటనలో తెలియజేశారు. పి. జి. కృష్ణంరాజు, పి. డబ్ల్యు. భాస్కరరావు, ఎస్. పాండురంగారావు, ఆర్. పి. శంకర్, వి. వి. చలపతిరావు, బి. హెచ్. వెంకటస్వామి, యస్.జ్ఞానరాజు, బి. విజయలక్ష్మి, పి. శాంతమ.

రెండేళ్ళలో మారుతి ఫ్యాక్టరీ నుండి కారు

న్యూఢిల్లీ, జనవరి 10: ప్రభుత్వరంగంలో పూర్తిగా దేశీయమైన కారును ఇప్పటినుండి రెండేళ్ళలో తయారు చేయవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకుగాను విదేశీ కంపెనీలో సహకారానికిగాను ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తోంది.

జాతీయం చేయబడిన మారుతి ఫ్యాక్టరీ 1983 లోపం దిగుమతి చేసుకున్న కొన్ని భాగాలు గం కారును ఉత్పత్తి చేయగలదు.

నిజానికి ఒక విదేశీ సంస్థ వారు సహకారానికి ఒప్పందం జరిగిన ఆరు నెలలలోపు కొత్త మారుతి కారుని తయారు చేయగలమని వాగ్దానం చేసినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ జగ్‌జీత్ చవాన్ చెప్పారు.

ఇంతవరకూ రెండు కంపెనీలు మాత్రమే పూర్తి వివరాలతో ప్రతిపాదనలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

ఇక్కడ అనేక విషయాలు రహస్యతల నడుమలో మాట్లాడుతూ మంత్రి పై విషయాన్ని వెల్లడించారు.

ఉత్పత్తి దారులతో ప్రభుత్వం ప్రాథమిక చర్చలు సాగించింది. అనంతరం ఆర్డర్లు, పిలిఅల్‌లు ఉత్పత్తి చేసే అంతర్జాతీయ మార్కెట్‌ను తట్టుకోవటానికి అత్యంతం గిట్టుబాటు అవుతుందన అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చింది.

ఈ ప్రభుత్వ రంగం కార్ల ప్రాజెక్టును అరవ ప్రణాళిక పరిధిలోకి తీసుకురావడానికి ప్రణాళిక, ప్రణాళికా సంఘం కూడా అంగీకరించాయని శ్రీ చవాన్ తెలిపారు.

పాలు పితికే యంత్రం

హిసార్, జనవరి 10 : ఇక్కడి పాడి పశువుల సంతానోత్పత్తి విభాగంలో పాలు పితికేందుకు ఒక కొత్త విదేశీ యంత్రాన్ని ఉపయోగిస్తున్నారు. ఈ యంత్ర సహాయంతో ఒక గంటలో 150 పశువుల పాలను పితకవచ్చు.

తూర్పు జర్మనీ సహకారంతో ఈ యంత్రాన్ని ఇటీవలే ఇక్కడ ప్రవేశపెట్టారు.

ఈ యంత్రం వలన శ్రమ, సమయమూ కలసి రావడమే కాకుండా పాడి పశువులకు శారీరకంగాకూడా ఏవిధమైన బాధా కలగదు. వాటి పొదుగులకు వాపు, రొప్పు కలుగకుండా ఈ యంత్రం పాలను పితుకుతుంది. (హి. స.)

—:o:—

చేనేత అభివృద్ధికి స్టేట్ బాంకు బ్రాంచీలు: ఎస్. బి. ఐ. అధికారుల విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 10: ఆంధ్రప్రదేశ్ చేనేత పనివారి సౌకర్యార్థం స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యం చేనేత అభివృద్ధి శాఖలు లేరవాలని అఖిలభారత స్టేట్ బాంకు అధికార్ల సమాఖ్య కోరింది.

వ్యవసాయాభివృద్ధికి ప్రత్యేక బాంకు బ్రాంచీలు ఆరంభించినట్లుగానే చేనేత పని వారు ఎక్కువగా ఉన్నచోట్ల నేతపై అభివృద్ధికి బాంకు బ్రాంచీలు తెరవాలని సూచించింది.

ఆంధ్రప్రదేశ్‌లోని వాణిజ్య బాంకులవద్ద రు. 265 కోట్ల మిగులు నిధులున్నాయనీ, దుర్వినియోగానికి గురైన తాలూకాలలో తాలూకాకు కోటి రూపాయల వంతున కనీసం అందులో రు. 131 కోట్లు పెట్టుబడిపెట్టాలని వారొక పత్రిక ప్రకటనలో కోరు.

700 మంది ఇరానీ సైనికులు హతం

లండన్, జనవరి 10 : కుర్దిస్తాన్, కెర్‌మన్‌షాహ్ రాష్ట్రాలలో ఇరాన్ సేనలతో తిరుబేనేలు హోరాహోరీ పోరాటం సాగిస్తున్నాయిని ఇరాక్ తెలియచేసింది.

గత 24 గంటలలో 700 మందికి పైగా ఇరాన్ సైనికులు మరణించారని ఇరాక్ సైనికాధికార వర్గం తెలియజేసినట్లు ఇరాక్ అధికార వార్తా సంస్థ తెలిపింది.

ఇరానియన్ వార్తా సంస్థకూడా ముమ్మరంగా పోరు సాగుతోందని పేర్కొన్నది. ఇరాక్ సైనికులు వందలాది హతులైనట్లు తెలియజేసింది.

అర్జెంటా? ఫోనువాత్రం చెయ్యొద్దు

కర్నూలు జిల్లా

కర్నూలు జిల్లా డోన్ పట్టణంలో ప్రజలు అత్యవసరంగా టెలిఫోన్ లోకల్ కాల్ చేయవలసివస్తే ఆశాభంగం తప్పదు. టెలిఫోన్ ఎత్తి అరగంట వేచియున్నా అవతలివైపు "సంబర్ ప్లీజ్" అని అడిగే మధుర మైన కంఠం వినబడదు. దీనివల్ల స్థానికులు అనేక ఇబ్బందులకు గురియగుచున్నారని ద్రోణాచలం యూత్ ఫోరం అధ్యక్షుడు డా. పి. ఎస్. ప్రభాకరరెడ్డి తమ ఆందోళనను ఒక ప్రకటనలో వ్యక్తం చేశారు.

ప్రస్తుతం టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో దాదాపాలని సిబ్బంది వున్నందున దూర ప్రదేశాలకు నమోదు చేయబడిన కాల్స్‌కు మాత్రం సిబ్బంది అత్యంత ప్రాతినిధ్యం మిస్తున్నందున లోకల్ కాల్స్ కుంటుబడుతున్నవని తెలియవచ్చింది.

శంకరాభరణం సినిమా పాటల పోటీల విజేతలు

హైదరాబాద్, జనవరి 10 : వంశీ ఆర్టు థియేటర్సు వారు బర్కిలీ, జర్స్ వారి సహకారంతో నిర్వహించిన శంకరాభరణం సినిమా పోటీలో ఈ క్రింది వారు విజేతలుగా నిర్ణయించబడ్డారు. రికి జనవరి 18వ తేదీన నిజాం కళాశాల వరణలో జరిగే వంశీ బర్కిలీ ఫిలిం వార్డ్ ఉత్సవంలో బహుమతులు ప్రదానం స్తారు.

బర్కిలీ:—మొదటి బహుమతి:—రాయల్ ఎన్‌ఫీల్డ్ శ్రీ పి.ఎస్. మోహన్‌రావు,—బర్కిత్‌పురా. ద్వితీయ బహుమతి :— లాంబి స్కూటర్—శ్రీ వి. పి. చందర్,(మహబూబ్‌నగర్). మూడవ బహుమతి :— ఆల్పిన్ ఫ్రిజ—శ్రీ జి. వేంకటేశ్వరరావు (కాకినాడ). వాల్గవ బహుమతి :— ట్రాన్సిస్టర్ పదిమందికి ఇవ్వబడుతుంది. వీరు శ్రీయుతులు : వి. వెంకటేశ్వరరావు, (సంత నూతలపాడు),సత్యవర్తి (పార్వతీపురం) డి. నందకుమార్ (ఫ్రాన్ పేట), ఎం. శ్రీనివాసరావు, (పాల్వంచ)యాకుబ్ (వరంగల్). జి. ఎం. విలాసిని (కరీంనగర్) పైశాయి వెంకట రమణ (ఉరవకొండ), సంమా రెడ్డి శ్రీపతిరెడ్డి (హైదరాబాదు) ఎం. పి. ఆర్. కృష్ణారావు (విజయ నగరం), బి. ప్రసాదరావు (కొత్తగూడెం).

సీజర్సు :— మొదటి బహుమతి. రాయల్ ఎన్‌ఫీల్డ్, శ్రీ కె. వి. శ్రీహరి (తెనాలి) ద్వితీయ బహుమతి :— లాంబిస్కూటర్, శ్రీ అలహరి నరేష్, (ప్రొద్దుటూరు), మూడవ బహుమతి :— బుష్ టేప్ రికార్డర్ కమ్ ట్రాన్సిస్టర్ :— శ్రీమతి పి. సత్యవతి (శ్రీకాకుళం), ఫిలిప్స్ టూ బ్యాండ్ ట్రాన్సిస్టర్ బి. గోపాల కృష్ణమూర్తి (భీమవరం), బి. చక్రపాణిశాస్త్రి (రాజమండ్రి), వి.మధుశాస్త్రి (విజయవాడ) టి. రమప్ప (మదనపల్లి), పి. విష్ణువర్ధనరావు (బాపట్ల) ఎం. సుబ్రహ్మణ్యం (కావలి), ఎం. శ్రీనివాసరావు (పుర్యూరు), వి. బి. ఈశ్వరరెడ్డి (దోరిణిపాడు), జి. వి. రామకృష్ణ (విశాఖ) పి.సత్యనారాయణరావు (నెల్లూరు) ఇవిగాక 50 కన్సోలేషన్ బహుమతులు ప్రకటించబడ్డాయి. ఈ బహుమతులు వాళ్లవాళ్ల ఇళ్లకే పంపబడుతాయని వంశీ ఆర్టు థియేటర్స్ ప్రధాన కార్యదర్శి వంశీరామరాజు తెలియజేశారు.

సినీ సిబ్బంది సంక్షేమ నిధికి కదాచిత్రాలపై సెస్సు

న్యూఢిల్లీ, జనవరి 10 చలన చిత్ర పరిశ్రమలోను, థియేటర్లలోను పని చేసే ఉద్యోగుల పనివారల సంక్షేమం నిమిత్తం నిధిని పెంకొల్పేందుకు ఫీచరు ఫిల్ముల పై సెస్సు విధించాలని సంకల్పించబడింది.

ఇట్టి సెస్సు విధింపుకు వీలుగా పట్టం కట్టే ప్రతి పాదనను విన్న కేంద్ర మంత్రి వర్గం ఆమోదించినట్లు తెలియవచ్చింది.

ఒక్కొక్క ఫీచరు ఫిల్ముకు రు. 1000ల సెస్సును వసూలుచేసి సంక్షేమ నిధికి జమ ఇయాలని నిర్ణయించ బడింది. ప్రస్తుతం జరుగుతున్న చలన చిత్ర నిర్మాణ స్థాయి ప్రకారం ఏడాదికి రు. 6 లక్షల వరకు ఆట్టి నిధి సమకూరుతుందని అంచనా చేయబడింది.

ఆదిలాబాద్, సిర్పూర్ తాలూకాలలో కరువు పరిస్థితులు

హైదరాబాద్, జనవరి 10: ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్, సిర్పూర్ తాలూకాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆ ప్రాంతాల శాసన సభ్యులు శ్రీ దాసరి నరసయ్య, శ్రీ సి. రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు 4 ఆటలు : 11—15 2—30 6—00 9—00
శ్రీదేవి లో: 13వ తేదీవరకు రోజూ 4 ఆటలు 11—15 2—30 6—00 9—00
శాంతి ఎ/సి—హైదరాబాద్ | శ్రీదేవి ఎ/సి—చిలకలగూడ | సత్యం 70 ఎంఎం ఎ/సి—అమీర్‌పేట
నటరాజ్—సికిందరాబాద్ [రోజు ఉ. 10 గంటలకు] | స్నేహ సాని ఖమ్మం | రామా టాకీస్ వరంగల్
అడ్వాన్సు బుకింగ్:— అన్ని థియేటర్లలోను రోజు ఉ. 11 గం. నుండి 1 గం. వరకు & సా. 4 గం. నుండి 5 గం. వరకు గలదు.

తేది 14-1-81 ఉదయం ఆటతో గొప్ప ప్రారంభం



వెంకటేశ 70 ఎ. ఎం. ఎ/సి హైదరాబాదు | మంజు ఎ/సి సికిందరాబాదు రోజు ఉ. 11.15 గం.
శ్రీదేవి చిలకలగూడ | సత్యం అమీర్‌పేట | మీరా కైరతాబాద్ | వినోదా ఖమ్మం
అశోక్ నిజామాబాద్ | వెంకటేశ్వర కరీంనగర్ | ? వరంగల్
అడ్వాన్సు బుకింగ్:— రేపటి నుండి వెంకటేశలో ఉ. 11 గం. నుండి మ. 1 గం. వరకు & సా. 4 గం. నుండి 5 గం. వరకు గలదు. —శ్రీనివాస ఫిలింస్ రిలీజ్